RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం


Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :88 || హైదరాబాద్ || సోమవారం, మే 05, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# మిస్ వరల్డ్ పోటీలతో ప్రపంచ పర్యాటకంలో తెలంగాణ

- సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా
- తెలంగాణ టూరిజంను ప్రమోట్ చేసేందుకు ప్లాన్
- హైదరాబాద్ తో పాటు పలు జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ
- రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను సందర్శించనున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు
- ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు దక్కనున్న విశేష ప్రచారం
- దేశీయ పర్యాటకులతో పాటు విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించనున్న తెలంగాణ
- పర్యాటక వృద్ధితో ఉద్యోగ కల్పన కు ఊతం




హైదరాబాద్ 04, మే 2025:

అద్భుత చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం కలిగిన తెలంగాణను దేశంలో ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా రూపుదిద్దడం, పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ తొలి టూరిజం పాలసీనీ రూపొందించింది. ఇందుకోసం మిస్ వరల్డ్ పోటీలను సరైన వేదికగా ఉపయోగించుకుంటుంది. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.... 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ ఈవెంట్ లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం కల్పించి తెలంగాణ పర్యాటకంను ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు తద్వారా ప్రపంచ పర్యాటకంలో తెలంగాణను ప్రముఖంగా నిలిపేందుకు, పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది.. 2024 సంవత్సరంలో తెలంగాణను 155113 మంది విదేశీ పర్యాటకులు సందర్శించారు. వీరి సంఖ్య గణనీయంగా పెరిగేందుకు ఈ మిస్ వరల్డ్ ఈవెంట్ ను ఉపయోగించుకుంటోంది. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా హైదరాబాద్, వరంగల్ ఎయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి , రామప్ప, నాగార్జున సాగర్, పోచంపల్లి, పిల్లలమట్టి వృక్షం ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు సందర్శించనున్నారు. ఈ నెల 12 న హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్ , లాడ్ బజార్ లలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు "హెరిటేజ్ వాక్ " నిర్వహిస్తారు. ఈ నెల 13 న హైదరాబాద్ కే తలమానికంగా నిలుస్తున్న చౌమల్ల ప్యాలెస్ ను సందర్శించి ఓల్డ్ సిటీ ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి తెలియ చేస్తారు.. ఈ నెల 14 న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్ లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్ ను సందర్శిస్తారు. ఇదే రోజు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. కాకతీయులు యుద్ధ రంగానికి వెళ్లే ముందు ప్రదర్శించే పేరిణి నృత్యంను రామప్పలో తిలకిస్తారు. ఈ నెల15 న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజం లో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. ఈ నెల 16 న మెడికల్ టూరిజం పరిచయ కార్యక్రమంలో భాగంగా మెడికల్ టూరిజం ను చేపడతారు.

మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రి వృక్షాన్ని , హైదరాబాదు నగరానికే ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఎక్స్పీరియంపార్కును సందర్శిస్తారు. ఈ నెల 17న ప్రపంచంలోనే పెద్ద ఫిలిం సిటీలలో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామోజీ ఫిలిం సిటీని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సందర్శిస్తారు. 18 న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి తెలంగాణ ప్రభుత్వం పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను , ప్రభుత్వం సేఫ్టీ టూరిజం ఇనిషియేటివ్స్ ను పరిశీలిస్తారు. ఇదే రోజు సాయంత్రం మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లకు అధికారులు తెలంగాణ రాష్ట్ర గ్రోత్ స్టోరీ, చరిత్రను తెలియజేస్తారు. ట్యాంక్ బండ్ పైన ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే బి ఫండే కార్నివాల్ ను సందర్శిస్తారు. ఈ నెల 20 లేదా 21న ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ కు కంటెస్టెంట్లు హాజరవుతారు. 21న శిల్పారామం లో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్ హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు.

మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యత ను ప్రపంచానికి తెలుపడంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఒక "మల్టీడైమెన్షనల్ టూరిజం హబ్"గా నిలిపే అవకాశం లభిస్తుంది.



## హైదరాబాద్ నగరంలో ఆకస్మిక తనికీలు చేపట్టిన సి.ఎస్. రామకృష్ణా రావు

హైదరాబాద్,మే 4 : ఇటీవలే భాద్యతలు స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణారావు హైదరాబాద్ నగరంలో ఆకస్మిక పర్యటనలు చేపట్టారు. గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో పురోగతిలో ఉన్న పలు అభివృద్ధి పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, నిర్మాణం లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లయ్ ఓవర్లు, ఓల్డ్ సిటీ మెట్రో రైల్ నిర్మాణ పురోగతి, కేబీఆర్ వద్ద హెచ్-సిటీ పనులు, ఎస్.టి.పిల నిర్మాణం తదితర పనుల పురోగతిని స్వయంగా తనికీ నిర్వహిస్తున్నారు. సి.ఎస్ తోపాటు జీహెచ్ ఎంసీ కమీషనర్ కర్ణన్, జలమండలి ఎం.డి. అశోక్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎం.వి.ఎస్.రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొంటున్నారు.



భగీరథ జయంతి వేడుకలు బీ ఆర్ ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ,బీ ఆర్ ఎస్ నేతలు జి .దేవిప్రసాద్ ,చిరుమళ్ల రాకేష్ కుమార్ ,కె .కిషోర్ గౌడ్ ,తుంగబాలు ,జూలూరు గౌరీ శంకర్ ,సుమిత్రా ఆనంద్ ,సుశీలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఇక లేరు



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. విశాఖపట్నంకు చెందిన గిరిజా ప్రియదర్శిని.. 1995లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. విశాఖ న్యాయస్థానంలో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. 2008లో జిల్లా అడిషనల్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఫ్యామిలీ కోర్టులో మూడేళ్లు, విజయనగరం మొదటి అదనపు జడ్జిగా, నంద్యాలలో అదనపు జిల్లా జడ్జిగా పని చేశారు. 2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్‌గా పదోన్నతి పొందారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా పని చేసిన ఆమె ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కోర్టు చిఫ్ జడ్జిగా, రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత రాష్ట్ర హై కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. గిరిజా ప్రియదర్శిని మృతిపట్ల తోటి జడ్జిలు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# భూభారతి రైతులకు రక్షణ కవచం

- రేపటి నుంచి (5వ తేదీ) 28 మండలాల్లో భూభారతి
- రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు ముమ్మర ఏర్పాట్లు
- రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి (రేపటి నుంచి) 20వ తేదీవరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటన లో వెల్లడించారు. ప్రజాకోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు. ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒక కుట్రపూరితంగా, దురుద్దేశ్యంతో తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ధరణితో ప్రజల జీవితాలను ఆగమాగం చేసింది. ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. గత ప్రభుత్వ పెద్దలే ధరణి దందాలకు అండదండలుగా నిలిచారు. ప్రజల ఆలోచనలకు భిన్నంగా గత పదేండ్లలో రాష్ట్రంలో భూ హక్కుల విధ్వంసం జరిగింది. రైతులకు రెవెన్యూ సేవలు దుర్భరంగా మారాయి. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సలహాలు, సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. చట్టాన్ని తీసుకురావడం ఒక ఎత్తు కాగా దానిని అమలు చేయడం మరో ఎత్తు. ప్రజలు , ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో భూ సమస్యపై కోర్టుకెళ్లడం తప్ప మరో మార్గం ఉండేదికాదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం రైతుల దగ్గరకు వచ్చి వారి సమస్యను పరిష్కరిస్తుందన్నారు.



భూ భారతి అమలవుతున్న 28 మండలాల వివరాలు

ఆదిలాబాద్ - భరోజ్
భద్రాద్రి కొత్తగూడెం - సుజాతనగర్
హనుమకొండ - నడికుడ
జగిత్యాల - బుగ్గారం
జనగాం - ఘన్‌పూర్
జయశంకర్ భూపాలపల్లి - రేగొండ
జోగులాంబ గద్వాల్ - ఇటిక్యాల్
కరీంనగర్ - సైదాపూర్
కొమరంభీం ఆసిఫాబాద్ - పెంచికల్‌పేట్
మహబూబాబాద్ - దంతాలపల్లె
మహబూబ్ నగర్ - మూసాపేట్
మంచిర్యాల - భీమారం
మెదక్ - చిల్పిచెడ్
మేడ్చల్ మల్కాజిగిరి - కీసర
నాగర్‌కర్నూల్ - పెంట్లవల్లి
నల్గొండ - నక్రేకల్
నిర్మల్ - కుంతాల
నిజామాబాద్ - మెండోరా
పెద్దపల్లి - ఎలిగేడ్
రాజన్న సిరిసిల్ల - రుద్రంగి
రంగారెడ్డి - కుందుర్గ్
సంగారెడ్డి - కొండాపూర్
సిద్దిపేట - అక్కన్నపేట
సూర్యాపేట - గరిడేపల్లె
వికారాబాద్ - ధరూర్
వనపర్తి - గోపాలపేట
వరంగల్ - వర్దన్నపేట్
యాదాద్రి భువనగిరి - ఆత్మకూర్

## హైదరాబాద్ కు చేరుకున్న మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేన్డియుజ్ పెడ్రోసో



హైదరాబాద్,మే 4 : హైదరాబాద్ లో జరుగనున్న మిస్- వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణులు ఒక్కక్కరే వస్తున్నారు.. ఈ మిస్ వరల్డ్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6 వ తేదీ నుండి హైదరాబాద్ కు చేరుకుంటారు.మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేన్డియుజ్ పెడ్రోసో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు నేడు ఉదయం చేరుకున్నారు. శంషాబాద్ కు చేరుకున్న మిస్ బ్రెజిల్ కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు. కాగా, ఇప్పటికే మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లీ, మిస్ కెనడా మిస్ ఎమ్మా డయన్నా క్యాథరీన్ మొర్రిసన్ లు ఇప్పటికే చేరుకున్నారు.

## పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ హత్యాకాండను ఆపాలి

హైదరాబాద్ :పాలస్తీనా ప్రజలపై పై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను తీవ్రంగా నిరసిస్తూ, హైదరాబాద్‌లోని ఉర్దూఘర్‌లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా అధ్యక్షత వహించారు. సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ, పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాష్టీక దాడులను తీవ్రంగా ఖండించారు. పాలస్తీనా జాతీ హత్యాకాండ జరుగుతుందని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిరసన వెల్లువ వస్తున్నప్పటికీ అంతర్జాతీయ సమాజం యొక్క అభిప్రాయాన్ని కూడా అమెరికా బేకాతర చేస్తూ ఇజ్రాయిల్ దుర్మార్గాలకి అండగా నిలబడుతూ,, తన సామ్రాజ్యవాద నిజస్వరూపాన్ని బయటపెట్టుకుంటున్నదని విమర్శించారు. గాజా భూభాగం మొత్తం తనకు కావాలని, పాలస్తీనా ప్రజలు ఆ ప్రదేశాన్ని ఖాళీ చేసి వెళ్ళాలని ట్రంపు నిసిగ్గుగా ప్రకటించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. పాలస్తీనా ప్రజల మాతృభూమిని లాక్కునే కుట్రలని ప్రజలందరూ ఖండించాలని కోరారు. ఇజ్రాయిల్ చర్యలు మానవ హక్కుల ఉల్లంఘన, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ఆయన అన్నారు. పాలస్తీనా ప్రజల ఆత్మగౌరవం, స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న పోరాటానికి సంఘీభావం తెలిపారు. పిల్లలు, మహిళలు, అమాయక పౌరులపై జరుగుతున్న హింసను వెంటనే ఆపాలని, గాజాలో బాంబు దాడులను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం, సీపీఐ పార్టీలు పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్య పోరాటానికి ఎల్లప్పుడూ మద్దతు ఇస్తాయని, ఈ హింసాత్మక దాడులను అంతర్జాతీయ సమాజం ఖండించాలని సదస్సు ద్వారా పిలుపు ఇస్తున్నామని అన్నారు. ఈ సమస్యపై అంతర్జాతీయ సమాజం తక్షణ చర్యలు తీసుకోవాలని, శాంతి న్యాయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు అఫ్జల్, ఖుద్దూస్ ఘోరీ, ఉస్మాన్ హల్ హాజరి, అన్వర్ ఖాన్, ముజాయిద్ హాష్మీ, మునీర్ పటేల్ తదితరులు పాల్గొని పాలస్తీనా ప్రజలకు మద్దతుగా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని, పాలస్తీనా ప్రజలకు న్యాయం చేయాలని సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

# సంపాదకీయం

## ఆవశ్యకత, సవాళ్లు

భారత దేశంలో కులగణన ఎప్పుడూ ఒక వేడి చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత దేశంలో అన్ని కులాల సమగ్ర గణన జరగలేదు. 1951 నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కలలో కేవలం షెడ్యూల్డ్ కులాలు, తెగల గణాంకాలను మాత్రమే సేకరించి ప్రచురించారు. ఇతర కులాల సమగ్ర గణన ఇప్పటి వరకు జరగలేదు. అయితే 2011లో సామాజిక, -ఆర్థిక కులగణన జరిగింది కానీ దాని ఫలితాలు ఇంకా అధికారికంగా విడుదల కాలేదు. ఇప్పుడు 2025లో జరగబోయే జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది.ప్రస్తుతం విద్య, ఉద్యోగ రంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్య తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా, న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతేకాకుండా కులగణన వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది.కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి, వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి, వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక బలమైన పునాదిని అందిస్తుంది. చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలకపాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి, వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు. ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, ఇతర పరిశోధకులకు కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి, వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి, ఒక విలువైన వనరుగా ఉపయోగపడుతుంది.ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. భారత దేశం విశాల జనాభా, భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్ద సవాలు. దేశంలో వేల సంఖ్యలో కులాలు, ఉపకులాలు ఉన్నాయి. వాటిని ఖచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. దీనికి స్పష్టమైన, ప్రామాణికమైన వర్గీకరణ మార్గదర్శకాలను అభివృద్ధి చేయడం అవసరం. భాషా, ప్రాంతీయ వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే సాంకేతికతను ఉపయోగించి డేటాను విశ్లేషించాలి, నిపుణుల సలహాలు తీసుకోవాలి. కాలక్రమేణా వ్యక్తులు, సమూహాలు తమ కుల గుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోసం లేదా సామాజిక ఉన్నతి కోసం ఇలా జరగవచ్చు.ఈ సమస్యను అధిగమించడానికి ప్రజల నుండి నేరుగా వారి కుల వివరాలను అడగడం, స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం ఉత్తమం. డేటా సేకరణలో పక్షపాతం కూడా ఒక ముఖ్యమైన సవాలు. గణన సిబ్బంది వారి వ్యక్తిగత నమ్మకాలు లేదా అంచనాల ఆధారంగా తప్పుగా డేటా నమోదు చేసే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి సిబ్బందికి కులం సున్నితత్వాన్ని ఖచ్చితమైన డేటా సేకరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమగ్రమైన శిక్షణ ఇవ్వాలి. పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి, యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించాలి. కులగణన రాజకీయంగా సున్నితమైన అంశం కాబట్టి తప్పుడు సమా చారం ఇవ్వడానికి లేదా డేటాను తారుమారు చేయడానికి ఒత్తిడులు ఉండవచ్చు. డేటా సేకరణ ప్రక్రియను పారదర్శకంగా ఉంచడం, డేటా భద్రత గోప్యతను నిర్ధారించడం చాలా ముఖ్యం. రాజకీయ జోక్యాన్ని నివారించడానికి స్వతంత్ర సంస్థల పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనిని అధిగమించడానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం, దశలవారీగా గణన నిర్వహించడం, వనరులను తెలివిగా కేటాయించడం అవసరం.ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ముఖ్యమైనది. కులగణన ఉద్దేశం, దాని సంభావ్య ఉపయోగాల గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు తప్పుడు సమాచారం ఇవ్వవచ్చు లేదా సహకరించకపోవచ్చు. దీనిని అధిగమించడానికి విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. మీడియా ప్రజా నాయకుల సహకారం తీసుకోవడం కూడా ఉపయోగపడుతుంది. చివరగా సేకరించిన కులాల డేటా గోప్యత, భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. డేటా లీక్ కావడం లేదా దుర్వినియోగం కావడం జరిగితే తీవ్రమైన పరిణామాలు ఉండవచ్చు. డేటా నిల్వ, నిర్వహణ కోసం కఠినమైన భద్రతా ప్రోటో కాల్‌లను అనుసరించాలి అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి. కులగణన సఫలం కావాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.స్పష్టమైన లక్ష్యాలు, పరిధిని నిర్దేశించడం, సమగ్రమైన ప్రణాళిక వ్యూహం రూపొందించడం, ఖచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం,

నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కులగణన మరింత విజయవంతం కాగలదు. సామాజిక న్యాయం సమానత్వం సాధనలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# ప్రసూతిలో మంత్ర సానుల పాత్ర అసమానం



ప్రసూతి సమయంలో గర్భిణీ స్త్రీలకు సహాయం చేయడం గురించి ఆచరణాత్మక జ్ఞానం ఉన్న మహిళలను మంత్రసానులు అంటారు. ప్రాచీన కాలంలో ప్రపంచంలో ఆస్పత్రులు మరియు గర్భిణీ స్త్రీలకు తగిన ఆరోగ్య సదుపాయాలు లేనప్పుడు, తల్లులు ఇంట్లోనే శిశువులకు జన్మనివ్వడంలో మంత్రసానులు సహాయం చేసేవారు. మానవ మనుగడలో వారి సేవలకు తరతరాల చరిత్రే ఉంది.

తొలుత పోర్చుగీస్ దేశీయులు నర్సుల వ్యవస్థను ఇండియాకు తెచ్చారు. 'ఈస్ట్ ఇండియా కంపెనీ' ఆధ్వర్యంలో మొదటి నర్సింగ్ స్కూలును 1871లో చెన్నైలో స్థాపించారు. కాలక్రమంలో వైద్యవృత్తిలో నర్సులు అంతర్భాగమయ్యారు. నర్సింగ్ వృత్తి స్థాపకురాలుగా, నర్సింగ్ వ్యవస్థకే మూలపుటమ్మగా బ్రిటిష్ సంఘ సంస్కర్త ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను పరిగణిస్తారు.మంత్రసానులను గుర్తించడానికి మరియు అభినందించడానికి ఒక రోజును గుర్తించాలనే ఆలోచన 1987 లో నెదర్లాండ్స్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ మిడ్‌వైవ్స్ సమావేశం నుండి వచ్చింది. 1992 నుంచి ప్రతి సంవత్సరం మే 05 వ తేదీన అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వేడుకలో సుమారు 50 దేశాలు భాగంగా ఉన్నాయి. మంత్రసానుల పనిని గౌరవించటానికి రోజును ఆచరిస్తారు. శిశువులు సురక్షితంగా ప్రసవించడంలో సహాయపడే మంత్రసానుల సహకారంపై దృష్టి పెట్టడం, వారి స్థితిగతులపై అవగాహన పెంచడం మరియు మంత్రసానుల వృత్తిని గౌరవించడం అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. నైపుణ్యం కలిగిన మంత్రసానిలు శతాబ్దాలుగా మహిళలకు, శిశువులకు అందిస్తున్న సేవలు అమూల్యాలు.స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో 'మంత్రసానుల' వ్యవస్థ ప్రాచుర్యంలో ఉండేది. ఆధునిక ఆరోగ్య సదుపాయాలు లేని ఆ రోజుల్లో తల్లీబిడ్డల యోగక్షేమాలను మంత్రసానులే చూసేవారు. నేటికీ ఆదివాసీ, గ్రామీణ సమూహాల్లో పురుడు పోయడం, బాలింతల ఆరోగ్య సంరక్షణలో మంత్రసానుల పాత్ర అమోఘం. మంత్రసాని గర్భిణీ తల్లులకు సరైన సంరక్షణ ఇస్తూ, ప్రసవ సమయంలో సహాయం చేస్తూ, ఒక్కోసారి తమ అనుభవాలతో పునర్జన్మ ప్రసాదిస్తున్న సంఘటనలు చర్విత చర్వణం అవుతున్నాయి.మంత్రసానిలు ఎంతో నైపుణ్యాలు కలిగిన వారు. గర్భం, శ్రమ, ప్రసవ సమయంలో, అలాగే ప్రసవానంతర కాలంలో బాలింతలకు, నవజాత శిశువులకు ప్రధాన సంరక్షకులు. మంత్రసానులను గ్రామీణ ప్రాంతాలలో అపర దేవతా మూర్తులుగా భావించడం చూస్తున్నాం. ఆ వృత్తికి దక్కిన ఎనలేని గౌరవమది. ఇదంత సులువైన పని కాదు. వృత్తిపరమైన నైపుణ్యాలు అవసరం. చెదరని చిరునవ్వుతో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటూ రకరకాల పరిస్థితులలో సేవలు అందజేయాలి. తోబుట్టువులు, రక్త సంబంధీకులు చేయలేని పనులను సైతం వీరు సహనంతో చేస్తూ వృత్తిధర్మాన్ని పాటిస్తున్నారు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, "ప్రపంచవ్యాప్తంగా, అన్ని సెట్టింగులలో, సంరక్షణ నాణ్యతను అందించడానికి మంత్రసానులు చాలా అవసరం." ఒక మంత్రసాని శిక్షణ పొందిన ప్రొఫెషనల్, గర్భిణీ తల్లులకు సరైన సంరక్షణ ఇస్తుంది, ప్రసవ సమయంలో వారికి సహాయం చేస్తుంది. అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవం సందర్భంగా, మంత్రసానిల పనిని గురించి ప్రముఖుల అభిప్రాయాల గురించి మననం చేసుకోవాలి. "అన్ని సంస్కృతులలో, మంత్రసాని స్థానం జీవితంలో ముఖ్యమైంది. తీవ్రమైన మానవ భావోద్వేగాలు, భయం, ఆశ, వాంఛ, విజయం మరియు నమ్మశక్యం కాని శారీరక శక్తి, కొత్త మానవుడు ఉద్భవించటానికి వీలు కల్పిస్తుంది. ఆమె వృత్తి ప్రత్యేకమైనది." – షీలా కిట్జింజర్."మరొక వ్యక్తిలో ఆత్మ మేల్కొలుపుకు మంత్రసానిగా మారడం మానవ జీవితంలో గొప్ప హక్కు." – ప్లేటో"ఇది శిశువులను తయారు చేయడమే కాదు, మంత్రసానిలను పుట్టిన అద్భుతంగా చూసే తల్లుల తయారీ." – బార్బరా కాట్జ్ రోత్మన్."మంత్రసాని ప్రసవ అద్భుతాన్ని సాధారణమైనదిగా భావిస్తుంది, ఇబ్బంది లేకపోతే దానిని ఒంటరిగా వదిలివేస్తుంది. – షీలా స్టబ్స్."మంచి మిడ్‌వైఫరీ అనేది కళ, విజ్ఞానం మరియు స్వభావం కలయిక." – జెన్నిఫర్ వర్త్.ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడంలో నర్సులు, మంత్రసానిలు కీలక పాత్ర పోషిస్తున్నందున వారిని శక్తివంతం చేయాలి: చౌబే.మంత్రసానుల వ్యవస్థ ప్రాతిపదికగా, ఇటీవలి కాలంలో, ప్రభుత్వ పర శిక్షణలు ఇప్పించి, శిక్షణ పొందిన వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగిస్తున్నారు. శిక్షణ పొందిన ఏ ఎన్ ఎంలు వైద్య సేవలు అందుబాటులో లేని గ్రామాలలో ఎనలేని సేవలు అందిస్తున్నారు. వీరు తల్లులకు సురక్షితమైన, సానుకూల ప్రసవ అనుభవాన్ని, నాణ్యమైన సంరక్షణను అందిస్తున్నారు. ప్రసవాలకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా అవగాహన కల్పిస్తూ, కుటుంబ నియంత్రణ, ముందస్తు ఆలోచన, శిశు మరణాల నివారణ, శిశు సంరక్షణ, గర్భిణుల సంక్షేమం, ఆరోగ్యం, పుట్టిన ప్రణాళికలను రూపొందించడంలో కూడా సహాయ పడుతున్నారు. ఇంతటి సేవలు అందించే ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. అలాగే శిక్షణ పొంది, ప్రవేటు ఆసుపత్రులలో ఎనలేని సేవలు అందిస్తున్న వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# స్వయంకృషితో ప్రధాన న్యాయమూర్తి అయిన లీలా సేథ్



అఖండ భారతావనిలో సహస్రాబ్దుల కాల గమనంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు గురవుతూ వచ్చింది. భర్తను ఎన్నుకొనే హక్కుని మహిళలు కలిగి ఉండేవారని ఋగ్వేద శ్లోకాలు తెలుపుతున్నాయి. పతంజలి, కాత్యాయనుడు వంటి వారి రచనల ప్రకారం, వేదకాలపు ఆరంభంలో మహిళలు చదువుకోనే వారని తెలుస్తోంది. క్రమానుగతంగా, మధ్యయుగ సమాజంలో మహిళల స్థాయి దిగజారింది. కొన్ని వర్గాలలో సతీ సహగమనం, బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాల నిషేధం వంటివి భారతదేశం.లోని కొన్ని వర్గాల సామాజిక జీవనంలో భాగమయ్యాయి.ఆధునిక భారతంలో రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు ఫులే మొదలైన సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి పోరాడారు. సతీసహగమనం, జౌహర్, దేవదాసివంటి ఆచారాలు సంఘ సంస్కర్తల కృషి వల్ల నిషేధించబడ్డాయి.భికాజి కామా, డా. అనీ బిసెంట్, ప్రీతిలత వడ్డేదార్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమ్రిత్ కౌర్, అరుణ అసఫ్ ఆలీ, సుచేత కృపలానీ, కస్తుర్బా గాంధీ. ముత్తులక్ష్మీ రెడ్డి, దుర్గాబాయి దేశ్ముఖ్ మొదలైన మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు. స్వాతంత్ర్య పోరాటం నుండి అనేక సామాజిక సంస్కర్తలతో , సమాన హక్కులు మరియు మహిళా సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇక ఆధునిక భారత దేశంలో, స్త్రీలు ముందడుగు వేసి ఉన్నత పదవులు నిర్వహించారు. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం మహిళలు ముఖ్య పదవులను అలంకరించారు.దేశ ప్రథమ పౌరురాలుగా, ప్రధానిగా, గవర్నరుగా సీఎంలుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, న్యాయ మూర్తులుగా, వివిధ పదవులలో మహిళలు రాణించే అవకాశం వచ్చింది. వస్తున్నది. అలాంటి ఉన్నత పదవులు అలంకరించిన వారిలో సమర్థతతో పైకి వచ్చిన మహిళ లీలా సేథ్.....లీలా సేథ్ (20 అక్టోబరు 1930 %–% 5 మే 2017) ఢిల్లీ హైకోర్టు కు మొదటి మహిళా న్యాయమూర్తి. 1991 ఆగస్టు 5న రాష్ట్ర హైకోర్టుకు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా భాధ్యతలు చేపట్టారు. లీలా సేథ్ లక్నోలో 1930లో జన్మించారు. అస్సాం రైల్ లింక్ ప్రాజెక్టులో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆమె వివాహం ప్రేమ్‌నాథ్ సేథ్తో జరిగిన క్రమంలో భర్తతో లండన్ వెళ్ళారు. 1958లో లండన్ బార్ పరీక్షల్లో టాప్‌గా నిలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. ఆ పరీక్షకు కొన్ని రోజుల ముందే మగబిడ్డకు జన్మనిచ్చారు. దాంతో బిడ్డను ఎత్తుకుని ఉన్న లీలా సేథ్ ఫోటోను 'మదర్–ఇన్–లా' అనే క్యాప్షన్‌తో లండన్ పత్రిక ప్రచురించడం జరిగింది. అదే ఏడాది ఐఎఎస్ అధికారిగా ఎంపికయ్యారు. కాని ఆమెకు న్యాయవాది వృత్తిపట్ల అభిమానంతో ఆ వృత్తిని చేపట్టారు. 1959వ సంవత్సరంలో కొల్‌కతా హైకోర్టులో న్యాయవాదిగా, తర్వాత సుప్రీంకోర్టులో పేరు నమోదు చేసుకున్నారు. పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా తొలుత ప్రాక్టీస్ చేసి, పదేళ్లు ఉన్నారు తర్వాత. కోల్ కతా లో కొంత కాలం ఉన్నాక ఢిల్లీ వెళ్లి అక్కడ ఐదేళ్ళ ముఖ్యమైన పలు విభాగాల్లో పనిచేశారు. తరువాత ఢిల్లీ హైకోర్టుకు 1978లో తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టుల్లో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా గుర్తింపు దక్కించు కున్నారు. ఆగస్టు 5, 1991న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఏడాది తర్వాత పదవీ విరమణ చేశారు. తరువాత కూడా 'లా కమిషన్ ఆఫ్ ఇండియా'లో 2000 సంవత్సరం వరకూ పనిచేశారు. అప్పుడే హిందూ వారసత్వ చట్టంలో కొన్ని సవరణలు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి కుటుంబ ఆస్తిలో కూతుళ్లకు కూడా సమానహక్కు ఉంటుందని తీసుకొచ్చిన సవరణలో ఆమె పాత్ర గణనీయమైనది. డిసెంబర్ 2012లో జరిగిన నిర్భయ ఘటన తరువాత నాటి కేంద్ర యుపిఎ ప్రభుత్వం జస్టిస్ జె ఎస్ వర్మతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. అందులో లీలాసేథ్ కూడా సభ్యురాలు. కమిటీ ఏర్పడిన నెలరోజులకే అంటే జనవరి 23, 2013న ఈ కమిటీ తమ నివేదికను ప్రభుత్వానికి అందించింది.

అనారోగ్యంతో బాధపడుతూ లీలా సేథ్ 5, 2017 న తన 86వ యేట నోయిడాలోని తన నివాసంలో మరణించారు.

# ఆంధ్రప్రదేశ్ తొలి ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు



రాజ్యాంగ సంక్రమిత ప్రాథమిక హక్కులను, సవరించేందుకు చట్టసభలకు వీలులేదని, అలాగే చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారం లేదని చారిత్రాత్మక తీర్పులు వెలువరించిన న్యాయమూర్తి కోకా సుబ్బారావు.కోకా సుబ్బారావు (జూలై 15, 1902 – మే 6, 1976) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి, తొమ్మిదవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి. రాజమండ్రిలో 1902 జూలై 15న కోకా సుబ్బారావు విద్యావంతులైన వెలమ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి సుబ్రమణ్యేశ్వర నాయుడు కూడా రాజమండ్రిలో ప్రముఖ న్యాయవాదిగా పేరెన్నిక గన్నారు. తండ్రి చిన్నతనంలోనే మరణించారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పొందిన తరువాత, మద్రాసు లా కాలేజీలో న్యాయశాస్త్రం చదివారు. అక్కడ మంచి క్రీడాకారునిగా రాణించారు. టంగుటూరి ప్రకాశం పంతులుకు జూనియరుగా ఉన్న తన మామయ్య పి. వెంకట రమణారావు నాయుడు వద్ద సుబ్బారావు జూనియర్ గా వృత్తి ప్రారంభించారు. .వెంకట రమణారావు మద్రాసు ఉన్నత న్యాయస్థానంకు జడ్జిగా పదవోన్నతి పొందిన తర్వాత, సుబ్బారావు తన బావమరిది పి.వి.రాజమన్నార్ తో కలిసి ప్రాక్టీసు కొనసాగించారు.

రాజమన్నార్ ఆ తరువాతి కాలంలో అడ్వకేట్ జనరల్, తర్వాత మద్రాసు ఉన్నత న్యాయస్థానం యొక్క ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. వీరిరువురు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రధాన కేసులన్నీ చేపట్టారు. 1948లో సుబ్బారావు బెంచికీ నియమించ బడ్డారు.ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజాజీ, సీనియర్ జడ్జి అయిన గోవింద మీనన్ ను 1954లో గుంటూరులో ఏర్పాటు కానున్న ఆంధ్ర రాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలను కున్నారు, అయితే ప్రకాశం పంతులు... హైకోర్టు ఏర్పాటును పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారిగా సుబ్బారావే కావాలని పట్టుబట్టిన కారణంగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటు అయిన తర్వాత సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు సుబ్బారావు హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగారు. 1954లో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో, సుబ్బారావు విశ్వ విద్యాలయపు తొలి సంచాలకులుగా నియమించ బడ్డారు. విశ్వ విద్యాలయల చట్టాన్ని సవరించి రాష్ట్ర గవర్నరుకు విశ్వవిద్యాలయాల సంచాలక పదవిని పునరుద్ధరించే వరకు సుబ్బారావు ఆ పదవిలో కొనసాగారు. మద్రాసు హైకోర్టులో జడ్జిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత 1958 జనవరి 31న ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా నియమించ బడ్డారు. 1966 జూన్ 30న కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితుడయ్యారు. ఆయన వ్రాసిన తీర్పులలో ప్రసిద్ధ గోలక్‌నాథ్ – పంజాబ్ రాష్ట్రం కేసు అత్యంత ప్రముఖమైనది. ఈ కేసులో భారత రాజ్యాంగం ఆపాదించిన ప్రాథమిక హక్కులను చట్టసభలు సవరించేందుకు వీలులేదని తీర్పునిచ్చారు. చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారంలేదని చారిత్రాత్మిక తీర్పులో పేర్కొన్నారు. ప్రధాన న్యాయవాది సుబ్బారావు, జస్టిస్ షా, సిక్రి, షిలత్, వైదియలింగంతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుని ప్రకటించింది. అలా పౌరుల ప్రాథమిక హక్కుల భంగంకు సంబంధించిన కేసుల విషయం వచ్చినపుడల్లా కోకా సుబ్బారావు పేరు గుర్తుకు రాక మానదు. సుబ్బారావు భారత నాలుగవ రాష్ట్రపతి ఎన్నికలలో, ప్రతిపక్ష పార్టీల యొక్క ఏకగ్రీవ అభ్యర్థిగా పోటీ చేయటానికి వీలుగా 1967 ఏప్రిల్ 11న న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. అయితే ఆ ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి అయిన జాకీర్ హుస్సేన్ చేతిలో ఓటమి చవి చూశారు. సుబ్బారావు మే 6, 1976న బెంగుళూరులో మరణించారు.బెంగుళూరు విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. సుమారు 55 ఏళ్ల తర్వాత మరో తెలుగు వ్యక్తి జస్టిస్ ఎన్వి రమణ కు ఈ అరుదైన అవకాశం లభించడం విశేషం.

## మాతాశిశు ఆరోగ్య గొడుగులు - మంత్రసానులు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

గర్భిణి స్థాయి నుంచి శిశు జననం వరకు అనంతర మాతాశిశు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణలో మంత్రసానుల పాత్ర అనన్య సామాన్యం. నవజాత శిశువు, బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆరోగ్య సంరక్షణ మాత్రమే తన ఏకైక లక్ష్యం అని నమ్ముతూ, తల్లి బిడ్డకు ఆరోగ్య గొడుగులు పట్టడం ఆమెకు మాత్రమే సాధ్యం. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవ వేదన/సునాయాస ప్రసవం/ ప్రసవానంతర మాతాశిశు సురక్ష తన భుజాన వేసుకొని రేపటి ఆరోగ్యకర సమాజానికి నేడు తన నైపుణ్యాలతో పునాదులు వేస్తున్నది మంత్రసాని లేదా మిడ్‌వైఫ్. మిడ్‌వైఫరీ కోర్సును పూర్తి చేసుకొని, అర్హతను సాధించి, తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రసానుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, పౌర సమాజం పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడం పౌరులుగా మన కనీస బాధ్యత అని అవగాహన పరచడానికి ప్రతి ఏట 05 మే రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది మిడ్‌వైఫ్"ను పాటించనట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం–2025 ఇతివృత్తం: ప్రకృతి విపత్తులు, సంక్షోభాలు, యుద్ధాలు, వాతావరణ ప్రతికూల మార్పులు పెరుగుతున్న వేళ మహిళలు, శిశువులు, పిల్లల ఆరోగ్య భద్రత గాల్లో దీపం అవుతున్నది. లింగ అసమానతలు, లైంగిక వేధింపులు, లింగ ఆధార హింసలు పెరుగుతున్న వేళ వారి శ్రేయస్సు/ మనుగడ ప్రశ్నార్థకం అవుతున్నది. ఈ సంధి కాలంలో మాతాశిశు ఆరోగ్య సురక్ష తన కర్తవ్యం అంటూ సేవలు అందిస్తున్న మంత్రసానుల ప్రాధాన్యాన్ని వ్యక్తం చేసే విధంగా 2025 అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవ ఇతివృత్తంగా "మంత్రసానులు : ప్రతి సంక్షోభంలోనూ అత్యంత కీలకం (మిడ్‌వైఫ్స్ : క్రిటికల్ ఎట్ ఎవ్రీ క్రయసిస్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. మంత్రసానులు దాదాపు 90% వరకు లౌంగిక, పునరుత్పత్తి, మాతృ సంబంధ, నవజాత శిశువు, కౌమార ఆరోగ్య సేవలను నిస్వార్థంగా అందిస్తున్నది. అందుబాటులో ఉన్న కనీస వసతులతో సురక్షిత శిశు జననం, జనన పూర్వ సంరక్షణ, ప్రసవానంతర సేవలు, గర్భ నిరోధక, అబార్షన్ కేర్, మాతా సురక్ష లాంటి అమూల్య సేవలను అందిస్తున్నారు మంత్రసానులు. వీటితో పాటు రొమ్ముపాలు పట్టించడం, నవజాత శిశువుకు అనుక్షణ భద్రత, తల్లులకు చక్కటి పోషకాహారాన్ని అందించడం, పౌర సమాజాన్ని మాతాశిశు సురక్ష పట్ల అవగాహన కల్పించడం, గర్భిణి స్త్రీల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం, పిల్లల/ శిశువుల పోషణలో మెలకువలు వివరించడం లాంటి అమూల్య సేవలను అందిస్తున్నారు మంత్రసానులు.

విధి నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలను ప్రదర్శిస్తున్న మిడ్‌వైఫ్స్ సేవలు అనితరసాధ్యం, అభినందనీయం. మన సమీప మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మంత్రసానులను కలిగి అభినందనలు తెలియజేద్దాం.

# సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రత్యేక కార్యచరణ

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన



మంచిర్యాల జిల్లామే04(వుదయం (ప్రతినిధి): వానాకాలం వ్యవసాయ సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి శాస్త్రవేత్తలు సాగు విషయాలపై రైతు వేదికలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 2 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి బృందంతో ఈ నెల 5న బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి లోని ప్రభుత్వ పాఠశాల, 16న హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామపంచాయతీ కార్యాలయం, 20న కాసిపేట మండలం ముత్యంపల్లి రైతు వేదిక, 27న మందమర్రి మండలం సారంగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, జూన్ 4న తాండూర్ మండలం గంపలపల్లి ప్రభుత్వ పాఠశాల, 13న భీమారం మండలం పోతనపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2వ బృందంతో ఈనెల 8న నెన్నెల మండలం కర్జి గ్రామపంచాయతీ కార్యాలయం, 14న హాజీపూర్ మండలం టీకనపల్లి ప్రభుత్వ పాఠశాల, 23న కాసిపేట మండలం మల్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, 29న మందమర్రి మండలం పులిమడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, జూన్ 6న తాండూర్ మండలం ద్వారకాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం, 11వ తేదీన భీమిని మండల కేంద్రంలోని రైతు వేదికలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాలు, అధిక మోతాదులో ఎరువుల వినియోగం కారణంగా రైతులు నష్టపోకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల ద్వారా రైతు చైతన్య కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సీజన్ సమయంలో రైతుల వద్దకే శాస్త్రవేత్తలను పంపించి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపించడం జరుగుతుందని, రైతు వేదికల ద్వారా ప్రతి వారం శాస్త్రవేత్తలతో ముచ్చటించే కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా ఆధునిక వ్యవసాయ శాస్త్ర పరిజ్ఞానం అందించి, రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుండి జూన్ 16వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యచరణ ప్రకారంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 5 వ తేదీ నుండి రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని, ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగా ప్రతి రైతుకు 11 నెంబర్ల తో కూడిన విశిష్ట సంఖ్యను కేటాయించి వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుందని, ప్రధానమంత్రి కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా వివరాల నమోదు తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు.

రైతు విశిష్ట సంఖ్య పొందేందుకు ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్ కు అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ వివరాలతో సమీపంలోని రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పొందేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

# జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





మంచిర్యాల జిల్లామే04(వుదయం (ప్రతినిధి): జిల్లాలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, రోడ్లు భవనాల శాఖ ఈ. ఈ. భవర్ సింగ్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి దిశగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఐ బి చౌరస్తాలో 6 వరసల రహదారికి భూమి పూజ చేయడం జరిగిందని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డ్ ఎం– 9 రంగపేట, వార్డ్ 17 బృందావన కాలనీ, వార్డ్ 4 రాజరాజేశ్వర కాలనీ, రోడ్ నం.17 సూర్య నగర్, వార్డు 3 లలో సి సి రహదారులు, మురుగు కాలువల పనులను ప్రారంభించడం జరిగిందని, హమాలివాడలోని హనుమాన్ ఆలయం సమీపంలో సి. సి. రహదారి, వార్డ్– 1 గాంధీనగర్ లో బి టి రహదారుల పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గాంధీనగర్ నుండి రాజీవ్ నగర్ వరకు 3 కోట్ల 58 లక్షల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో బి.టి. రహదారి నిర్మాణానికి, రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి శ్రీనివాస గార్డెన్ వరకు హైదరాబాద్ –కరీంనగర్– చాందా రహదారిపై 251/9 నుండి 255/7 వరకు 16 కోట్ల 6 లక్షల రూపాయల వ్యయంతో 6 వరుసల బి. టి. రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రహదారుల నిర్మాణం ద్వారా మంచిర్యాల పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఉండదని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంచిర్యాల పట్టణాన్ని అన్ని హంగులతో ఆధునికరించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐ. బి. చౌరస్తా సమీపంలో డా. శృతి గోలి బర్త్ రూట్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి



పెద్దవంగర, మే 4 (వుదయం ప్రతినిధి): శ్రీ భగీరథ మహర్షి స్ఫూర్తితో సగరులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్ర శర్మ, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దుంపల సమ్మయ్య అన్నారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చి ప్రజలకు వరంగా అందించిన మహా రుషి భగీరథ మహర్షి అని కొనియాడారు. కఠోర శ్రమ, పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని అయినా సాధించగలమని నిరూపించిన మహనీయులు భగీరథుడు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ కుమార్, మండల అధ్యక్షుడు దుంపల వేణు సాగర్, మండల ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, నాయకులు కూతురు బుచ్చయ్య, కూతురు కృష్ణయ్య, కూతురు దేవయ్య, కూతురు మహేష్, కూతురు నరేష్, కూతురు సతీష్, కూతురు సందీప్, కూతురు చిన్న వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో గంజాయి ముఠా అరెస్టు

**3.9 కేజీలు గంజాయి రెండు లక్షల రూపాయల విలువ గల పట్టివేత**

**12 మంది పై కేసు నమోదు**

**ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ చేసిన ట్రైనీ ఐపీఎస్ రుత్విక్ సాయి**



మధిర మే 4 (వుదయం ప్రతినిధి) ఇతర రాష్ట్రం నుండి మధిరకు గంజాయి తీసుకొని వచ్చి అమ్ముతున్న ముఠాని మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ, ట్రైనీ ఐపీఎస్ కొట్టే రుత్విక్ సాయి ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. దీనికి సంబంధించి ఆదివారం టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రుత్విక్ సాయి వివరాలను వెల్లడించారు. ఈనెల రెండవ తేదీన ఆత్కూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీస్ వాహనాన్ని చూసి ద్విచక్ర వాహనంపై బ్యాగులతో వస్తున్న ఇద్దరు వ్యక్తులు తిరిగి వెళ్లేందుకు ప్రయత్నించగా అనుమానంతో వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా వారి వద్ద ఉన్న బ్యాగుల్లో సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేసే నాలుగు కేజీల గంజాయి దొరికినట్లు ట్రైనీ ఐపీఎస్ తెలిపారు. గంజాయి ఎక్కడ నుండి తీసుకొని వస్తున్నారని వారిని ప్రశ్నించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని పుష్పలంక ప్రాంతంలోని హంటర్ మధు అనే వ్యక్తి నుండి ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన మర్రి సుజిత్, తమ్మిశెట్టి ఏసుబాబు గంజాయిని కొనుగోలు చేసి మధిర కి తీసుకువచ్చి 9 మంది ఉన్న ముఠాకి అమ్మడం జరుగుతుందన్నారు. ఆ ముఠా గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లు చేసి యువతకు అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఒరిస్సాలో గంజాయి సరఫరా చేసే వ్యక్తితో పాటు మధిరకి గంజాయిని తీసుకొచ్చే ఇద్దరు వ్యక్తులను, వారి నుండి తీసుకునే సబ్ ముఠాకి మొత్తం 12 మంది పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వారిలో మర్రి సుజిత్, తమ్మిశెట్టి ఏసుబాబు అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఆయన తెలిపారు. మధిర పట్టణంలో అసంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ముగిసిన ఛాంపియన్ షిప్ ట్రోఫీ...

**విజేతలకు బహుమతులు అందజేసిన జువ్వాడి నర్సింగరావు**







మెట్ పల్లి మే 04 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ అంబేద్కర్ స్టేడియంలో గత నెల రోజులుగా జరుగుతున్న మెట్పల్లి ఛాంపియన్ ట్రోఫీ (ఎంసీఏ సెషన్స్ 2) లో విన్నర్ రన్నర్ జట్లుగా నిలిచిన విజేతలకు బహుమతులను అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని అలాగే నూతన పరిచయాలు ఏర్పడతాయన్నారు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ మే04(వుదయం (ప్రతినిధి): అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు మల్లేష్, కృష్ణ, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మే04(వుదయం (ప్రతినిధి): ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, ముఖ్య సలహాదారుడు నర్రా బిక్షపతి, గౌరవ అధ్యక్షుడు బుచ్చయ్య, ఉపాధ్యక్షులు నర్ర రామారావు, కాసాల యాదయ్య, నాయకులు బంటి, సుధాకర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గాయపడిన గీతా కార్మికుడికి పరామర్శ



హనుమకొండ, మే 04(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగర%శీ% గ్రామానికి చెందిన గౌడ సంఘం గీత కార్మికుడు గట్టు రవి గౌడ్ శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి కింద పడగా తోటి గీత కార్మికులు అతనిని హుటా హుటిన హనుమకొండ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రవి గౌడ్ ను ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆదివారం పరామర్శించి, మనోధైర్యాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన, మరణించిన గీతా కార్మికుల ఎక్స్గ్రేషియా లు త్వరగా అందించాలని, గీతా కార్మిక సంక్షేమ బడ్జెట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరామర్శలో జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టు శ్రీధర్ గౌడ్, తోటి గీతా కార్మికులు దేశిని శ్రీనివాస్ గౌడ్, పూజారి బిక్షపతి గౌడ్, గోపాగోని విజేందర్ గౌడ్, బోడిగే సాంబయ్య గౌడ్, పులి చంద్రమొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

సిరిసిల్ల, మే04(వుదయం (ప్రతినిధి): పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బొల్లారం గ్రామానికి చెందిన విద్యార్థులకు శనివారం పవర్ యూత్ సభ్యులు గ్రామ పంచాయతీ వద్ద ఘనంగా సన్మానించారు. చదువుల్లో ప్రతి విద్యార్థి రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యూత్ అధ్యక్షుడు దుద్దెటి రాకేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, పర్శరాములు, ప్రశాంత్, అనిల్ పవర్ యూత్ సభ్యులు గౌతమ్, వివేక్, రాహూల్, అభి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

మంథని, మే04(వుదయం (ప్రతినిధి): కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హమాలీల కొరత లేకుండా చూసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలిస్తూ కొనుగోలు జరపాలని తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లామే04(వుదయం (ప్రతినిధి): జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెనే హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో వైద్య రంగ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరంలో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, కార్డియాలజీ, పల్మనాలజీ, జాయింట్ రీప్లేస్మెంట్, స్పైన్ సర్జరీ, న్యూరో సర్జరీ, ఇన్ ఫర్టిలిటీ, చైల్డ్ కేర్, జనరల్, లేపరోస్కోపీ సర్జరీ, యూరాలజీ వంటి అనేక సంబంధిత వైద్య పరీక్షలు ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాంతం మెడికల్ హబ్ లాగా అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువలో అందించవచ్చని అన్నారు. మనలో ఉన్న సమస్య సాధారణంగా తెలియదని, పరీక్షలు నిర్వహించినప్పుడు బయటపడుతుందని, ఇలాంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, రెనే హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, సీనియర్ పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు పురస్కారం

సంగారెడ్డి, మే04(వుదయం (ప్రతినిధి): సంగారెడ్డి పట్టణం బైపాస్ రహదారిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నీ గానమే నా ప్రాణం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పురస్కారం లభించింది. కొత్తపేట బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజు దేశ్పాండే గురుస్వామి ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేశారు. గురుస్వాములు శ్రీశైలం , జయప్రకాష్, సత్యనారాయణ, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు వాస్తవాలపై నేడు చర్చా కార్యక్రమం

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి మే 04(వదయం ప్రతినిధి) తెలంగాణకు జలభాండాగారమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పన్నిన కుట్రలను పటాపంచలు చేసి ప్రజలకు అసలు వాస్తవాలను వివరించడానికి కాళేశ్వరం గోదావరినది ఒడ్డున సోమవారం (నేడు)ఉదయం 11 గంటలకు చర్చా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మధుసూధనాచారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీచైర్పర్సన్లు జక్కు శ్రీహర్షిణి, దావ వసంతలతో పాటు సాగనీటి నిపుణుడు వీరమల్ల ప్రకాష్ తదితరులు పాల్గొని కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న కుట్రల గురించి కూలంకషంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంథని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, మేధావులు, తెలంగాణ వాదులు హాజరై కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను పటాపంచలు చేసి ప్రజల్లోకి వాస్తవ విషయాలను తీసుకెళ్లాలని కోరారు

## టెన్త్ క్లాస్ విద్యార్థిని అభినందించిన కోలన్ శ్రీనివాస్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ నివాసులు నరసింహ యాదవ్ కుమార్తె డింపుల్ యాదవ్ ఎస్ ఎస్ సి ఎగ్జామినేషన్లో క్లాస్ ఫస్ట్ వచ్చినందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కుటుంబ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసారు. టెన్త్ లో క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని అభినందించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సుధారాణి, హేమంత్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**





జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం తిప్పనపేట గ్రామానికి చెందిన నల్వాల నర్సయ్య జగిత్యాల పట్టణ 30వ వార్డుకు చెందిన ఎండి అయాన్ అహ్మద్ ఇటీవల కరెంటు షాక్ తో మరణించగా ఒక్కొక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 వేల చెక్కును 4 లక్షల 50 వేల రూపాయల బాండ్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంట్ రావడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ పార్టీ అని ఎన్ టి పి సి సింగరేణి తర్మాల్ ప్రాజెక్ట్ శ్రీరామ్ సాగర్ హైడ్రో కరెంట్ ఉత్పత్తికి కాంగ్రెస్ పార్టీ హయంలోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంట్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అమలు చేస్తున్నారన్నారు జగిత్యాల పట్టణంలో 18వేల మందికి.నియోజకవర్గంలో 55 వేల మంది ఉచిత కరెంట్ తో లబ్ది పొందుతున్నారన్నారు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ దామోదర్ రావు రౌతు గంగాధర్ మూలాసపు మహేష్ ధూమాల రాజ్ కుమారర్ డాక్టర్ విజయ్ శేఖర్ గౌడ్ తొలిప్రేమ శ్రీనివాస్ రాకేష్ రవిశంకర్ ఉప్పరి రెడ్డి ఏడిఈ జవహర్ నాయక్ ఏఈ లు ప్రవీణ్ సుందర్ సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాచీన భారత ఋషుల గొప్ప చరిత్రలో మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనది



జయశంకర్ భూపాలపల్లి మే 04(వుదయం ప్రతినిధి) ప్రాచీన భారత ఋషుల గొప్ప చరిత్రలో మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనది అని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి నిర్వహించారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అథిగా పాల్గొని భగీరథ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహర్షి భగీరథ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాచీన భారత ఋషుల గొప్ప చరిత్రలో మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనది అని మహాతపస్విగా, ప్రజల క్షేమం కోసం గంగా నదిని భూలోకానికి తీసుకురావడంలో చేసిన అశ్రాంత ప్రయాసల ఫలితంగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. మహర్షి భగీరథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిత్వం, ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకం. అన్నారు మహర్షి భగీరథ సేవా దృక్పథం మరియు ప్రజల పట్ల ఉన్న బాధ్యతా భావాన్ని మన జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. మహర్షి భగీరథ ఆశయాలను నేటి సమాజంలో అమలుపరచుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, సగర సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, సగర సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు సత్యవతి కృష్ణ,కార్యాలయ సిబ్బంది మరియు వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 20000 ఆర్థిక సాయం

**మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్ ముదిరాజ**



వెల్దండ మే 4 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న జల్లల యాదయ్య %ఎ/శీ% జల్లెల నారమ్మ కు మరియు వారి పిల్లల చదువు కోసం కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీమొక్తాల శేఖర్ పుట్టినరోజు సందర్భంగా 20.000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల మాజీ ఎంపిటిసి మట్ట బాలకృష్ణ గౌడ్ గారు, మాజీ వార్డ్ మెంబర్ నారయ్య గారు, మాజీ వార్డ్ నెంబర్ కోమ్మగోని వెంకటయ్య గౌడ్ గోరేటి దశరథం గుంటి రామకృష్ణ, గోరేటి రాములు జల్లెల్ల అశోక్ యాదవ్,దుబ్బ చంద్రయ్య బాకారం భరత్, దుబ్బ వెంకటయ్య, గోరేటి లక్ష్మయ్య, గోరేటి బుజ్జయ్య, గోరేటి కృష్ణయ్య, ఎండి జహంగీర్, ఊర రాములు, గోరేటి శ్రీశైలం, గోరేటి సైదులు ,బుత్కూర్ కిరణ్, మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి...

**ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వ ప్రజలను ఆదుకుంటుంది..**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో మెట్పల్లి పట్టణ మండలానికి సంబంధించిన 7 లక్షల 28 వేల రూపాయల విలువ గల 18 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు నెల రోజుల వ్యవధిలోనే సుమారు 20 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావాలని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మెట్పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ నాయకులు నరేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మదిరకు మహర్దశ 128 కోట్ల రూపాయలతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

**భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**





మధిర మే 4 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం మండలం మే 4 (వు దయం ప్రతినిధి) తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలోగల మరనాత హీలింగ్ టెంపుల్ చర్చి సమీపంలో నూతన కల్వర్టు నిర్మాణానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, చర్చి నిర్వాహకులు భాస్కరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ జయంతి

**-సగర సంగం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**
**-ప్రధాన కూడళ్ళ లో జయంతి ఉత్సవాలు**
**-సగరులకు ఆదర్శం భగీరథుడు**
**-సగర సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను**



నాగర్ కర్నూల్ మే 04 (వుదయం ప్రతినిధి) భగీరథ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ర్యాలీతోపాటు జయంతి ఉత్సవాలు సగర సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం భగీరథ జయంతిని పురస్కరించుకొని బైక్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలితోపాటు హౌసింగ్ బోర్డ్ తదితర ప్రాంతాలలో భగీరథ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన భగీరథ జయంతి కార్యక్రమంలో సగర సంఘం బాధ్యులు ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సగర సంగం జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శీను ఆధ్వర్యంలో భగీరథ జయంతి జరుపుకోవడం జరిగింది. అదేవిధంగా నాగర్ కర్నూల్ సగర సంగం కార్యాలయం నుంచి హౌసింగ్ బోర్డ్ వరకు హౌసింగ్ బోర్డు నుండి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా భగీరథ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లం రాములు, రాష్ట్ర మహిళా సంఘం జనరల్ సెక్రెటరీ అతి నారపు విజయలక్ష్మి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సాగర్, కొమ్ముల బాలయ్య మేస్త్రి,సూరంపల్లి సుధాకర్, కొమ్ముల శీను, తిరుపతయ్య మేస్త్రి, బాబు మేస్త్రి, శైలు సాగర్, చిలుక పర్వతయ్య, అతినారపు వెంకటేష్ సాగర్, స్వామి సాగర్, యుగంధర్,పాండు లతోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు తదితర సగర బంధువులు పాల్గొన్నారు.

## పోతారంలో ముందస్తు బడి బాట...



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోతారం ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పెద్దలు కుల పెద్దలు మహిళా సంఘ సభ్యులందరూ ముందస్తు బడి బాటలో కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో మంచి విద్య ఉండగా ప్రైవేటు పాఠశాలలకు పంపి అనవసరమైన ఆర్థికభారం కలిగించుకోవద్దని అందరం కూడా ప్రభుత్వ పాఠశాలకే మన పిల్లలను పంపుదామని ఏకగ్రీవంగా తీర్మానం చేపట్టారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటి వైస్ చైర్పర్సన్ పులి శిరీష హరి ప్రసాద్ మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్ ఏఏపిసి చైర్మన్ లావణ్య విఓఏ పోగుల తిరుమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాద్యాయులు అన్ని కులాల ఊరుపెద్దలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ ర్యాంకర్ రుష్ద ఆఫీఫా కు సన్మానం...

**యూనియన్ సభ్యుని కూతురు స్టేట్ ర్యాంక్ సాధించడం గర్వకారణం...**
**టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మమ్మద్ అజీమ్...**



మెట్ పల్లి మే 04 (వుదయం విలేకరి) మేట్ పల్లి పట్టణానికి చెందిన రుష్ద అఫీఫా టియుడబ్ల్యూజే ఐజేయూ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు షేక్ సాజిద్ కూతురు రాష్ట్రంలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 8వ ర్యాంకు సాధించడంతో రుష్ద అఫీఫా ను ఆదివారం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ యూనియన్లు తోటి సభ్యుని కూతురు రెండవ సారి కూడా స్టేట్ ర్యాంకు సాధించడం అందరికీ గర్వకారణమన్నారు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ గౌరవాధ్యక్షులు ఆగ సురేష్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా కోశాధికారి ఎస్ కె మక్సుద్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమియొద్దీన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్ పోనుగాని మహేందర్ ఆదిల్ పాషా భాశెట్టి హరీష్ ఎండి సోహెల్ ఎండి హైమద్ ముత్యాల రమేష్ సిద్ధికి హుస్సేన్ సిరికొండ విజయసాగర్ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ మహమ్మద్ ఆబిద్ పాషా తదితరులు పాల్గొన్నారు

## శివయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి మే 04 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో గల శివాలయ జాతర మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని ఆ శివుని కృప కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భార్య ఇంటి ముందు భర్త ఆందోళన...



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డులో భార్య కాపురానికి రావడం లేదని భర్త గాజుల అజయ్ భార్య ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది కాలం మారుతుంది ఒకప్పుడు భర్తల ఇంటి ముందు భార్యలు ఆందోళన చేయడం మహిళా సంఘాలతో ధర్నాలు చేయడం చూశాం కానీ ప్రస్తుతం ట్రెండ్ మారింది భార్య కాపురానికి రావడం లేదంటూ భర్త గాజులాజీ అత్తారింటి ముందు మహిళా సంఘాలతో కలిసి ఆందోళనకు దిగారు భార్య కాపురానికి రాకపోగా కర్త రెండేళ్లు బాబుతో అత్తగారింట్లోనే ఉంటుంది తన ఇంటికి కాపురానికి రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు భర్త కాదు రాజు భార్య శివాని ఇంటి ఎదుట కాపురానికి రావాలని కోరుతూ భార్యను అత్తమామలను ప్రాధేయపడ్డాడు అజయ్ తో మెట్టినింటికి కాపురానికి వెళ్తే తనకు ప్రాణహానే తన అత్తమామలతో ఉందని శివాని తెలిపింది భారీ కాపురానికి కాకపోవడంతో భర్త మహిళా సంఘాలతో కలిసి ఆందోళన చేసిన ఘటన చుట్టుపక్కల జనం వింతగా చూస్తున్నావు ఇలా ఉండగా ఎలాగైనా అజయ్ తో కాపురానికి రావాలని శివాని మహిళా సంఘాలు మహిళలు సముదాయించే ప్రయత్నం చేస్తున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం?

# ఖనిజ సంపద ను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




నాగర్ కర్నూల్ మే 04 (వుదయం ప్రతినిధి) దేశంలో అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్ ను నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు ఆదివారం నాడు జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పదేపదే చెబుతున్న బిజెపి ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు కర్రెగుట్ట చుట్టూ భారత బలగాలను దింపి మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసులను పొట్టన పెట్టుకుంటుందని ఆయన విమర్శించారు ఇప్పటికే 400 మంది పైగా ఆదివాసులను చంపివేశారని ఆయన తెలిపారు కేంద్ర ప్రభుత్వం కుల జన గణన చేపడుతామని చెప్పినప్పటికీ నిర్దిష్ట సమయం చెప్పకపోవడం అంతర్యం ఏమిటో చెప్పాలని అన్నారు చిత్తశుద్ధితో ఎప్పటి లోపు చేస్తారు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు వర్క్ బోర్డ్ ఆస్తులను పరిశ్రమ నేతలకు అప్పగించేందుకే సవరణలు తీసుకువచ్చిందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మహిళలకు ఉచిత బస్సు పథకం ఒకటే పూర్తిస్థాయిలో అమలు చేసిందని మిగతా వాటిని అమలు చేయడం లేదని ఆయన అన్నారు మే 7 తారీఖు నుండి రాష్ట్రంలో ప్రపంచ అందాల పోటీలు నిర్వహిస్తామని దాని ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు అందాల పోటీ ద్వారా పాశ్చాత్య సంస్కృతి రాజ్యమేలుతుందని ఆయన అన్నారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ దేశనాయక్, కందికొండ గీత, ఆంజనేయులు జిల్లా నాయకులు అశోక్ ఎం శ్రీనివాసులు ఈశ్వర్ నరసింహ శివ వర్మ మధు కాశన్న శివరాం సురేష్ కుర్మయ్య నాగరాజ్ గౌడ్ రవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# సంకాపురం గ్రామ పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం ఖర్చును భరించిన

## అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



అలంపూర్ మే 4 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం సంకాపురం గ్రామంలో 7వ తరగతి వరకే ఉన్నది. 8,9,10 తరగతి చదువులు చదవాలంటే విద్యార్థులు ఉత్తనూర్ ఉన్నత పాఠశాలకు వెళ్ళాలి. 2024- 2025 విద్యా సంవత్సరం లో దాదాపు 50 మంది 8,9,10 వ తరగతి విద్యార్థులకు సంవత్సరం మొత్తం తన సొంత నిధులతో సంకాపురం రాముడు వాహనం ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించారు. అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు చేతులు మీదుగా 1,32,000 రూపాయలు నగదును డ్రైవర్ కు అందజేశారు. తదనంతరం సంకాపురం గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా మాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించినందుకు విద్యార్థులు అందరూ కలిసి మాజీ సర్పంచ్ సుజాత రాముడు, అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడుని ఘనంగా శాలువ పూలమాలలతో సత్కరించారు. సంకాపురం గ్రామంలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులకు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు దంపతులు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ పై ఉన్నత చదువులు చదివి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు.

# దుండిగల్ తండాలో రెవెన్యూ అధికారులు విఫలం.

- -ప్రజానాయకుడు ఆకుల సతీష్
- -క్రీడా ప్రాంగణంలో అక్రమ నిర్మాణాలను కూల్చేసిన తాండ యూత్
- -అవినీతి మత్తులో రెవిన్యూ అధికారులు,
- -విధి నిర్వహణలో అధికారులు విఫలం



కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండలంలో రెవెన్యూ అధికారులకు తాండ యువకులు షాక్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం యువత కోసం కేటాయించిన క్రీడా ప్రాంగణం కబ్జాలకు వేదిక అయ్యిందని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు అవినీతికి అమ్ముడుపోయి చర్యలు తీసుకోలేదని, రెవిన్యూ గిరిదావర్ కబ్జాదారుల వైపు వత్తాసు పలుకుతుండడంతో తండా యువకులు ఏకమై తండాలో క్రీడా ప్రాంగణం స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న రెండు అక్రమ నిర్మాణ గదులను తండా యువకులంతా కలిసికట్టుగా వచ్చి అక్రమ నిర్మాణాలను స్వయంగా కూల్చి వేశారు. నెల నెల లక్షల రూపాయలు వేతనాలు అందుకుంటున్న మండల ఎమ్మార్వో, గిరిధర్, సిబ్బంది అక్రమ నిర్మాణాల అడ్డుకోవడంలో విఫలమయ్యారని యువకులు మండిపడ్డారు. లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు కనుమరుగవుతుండడంతో తామే ఈ పని చేశామని యువకులు కరాకండిగా చెప్తున్నారు. తండా యువకుల చైతన్యం ఇతర ప్రాంతాల్లో కూడా ఉంటే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రజా నాయకుడు ఆకుల సతీష్ అన్నారు. ఇప్పటికైనా దుండిగల్ మండలంలో రెవెన్యూ అధికారులు తమ నెలనెల పొందుతున్న వేతనానికైనా సరిపడే పనులు చేసి ప్రభుత్వ స్థలాలు కబ్జాలు కాకుండా తండా యువకులను ఆదర్శవంతంగా తీసుకొని పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను యువకులు కూల్చితే అక్రమదారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి పోలీసులు రావడంతో దాదాపు 100 మంది తండా యువకులు మేమేం ఏమి తప్పు చేశామని గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం మంజూరు చేసిందని ఇప్పుడు అది కబ్జా అవుతుందని అధికారులకు చెప్పిన వారు కబ్జాలపై చర్యలు తీసుకోక పోవటంతో అధికారులు చేయవలసిన పని వారు చేయకపోతే మేం చేసామని పోలీసులకు సైతం స్పష్టంగా వివరణ ఇచ్చారు. అయితే కబ్జా చేసిన వ్యక్తి ని వదిలి పెట్టి యువకులపై పోలీసులు పడటం కొసమెరుపు ఇప్పుడు రెవెన్యూ అధికారులు కబ్జాదారుడి పై చర్యలు తీసుకుంటారా ? లేక తూతూ మంత్రపు చర్యలు చేపట్టి మమ అనిపిస్తారా ? యువకుల మీద కేసులు పెడుతామని బేదిరిస్తున్నారని తెలిపారు. ఒకవేళ యువకుల మీద కేసులు నమోదు చేస్తే మేడ్చల్ జిల్లా కలెక్టర్, సైబరాబాద్ సీపీ కార్యాలయం ముందు న్యాయ పోరాటం చేస్తామని యువకులు తెలిపారు.

# ప్రశాంతంగా నీట్ పరీక్ష పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాం..

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
## నాచుపల్లి జేఎన్టీయూలో పరీక్ష కేంద్రాల పరిశీలన...




జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) నీటి పరీక్ష ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు నీట్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు ఆదివారం జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా అక్కడ అధికారులు సిబ్బందితో మాట్లాడారు విద్యార్థులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు నిట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు జిల్లాలో మొత్తం 758 పరీక్ష విద్యార్థులు పరీక్షలు రాశారని మొదటి సెంటర్లో 480 రెండవ సెంటర్లో 278 ఎగ్జామ్ రాశారని తెలిపారు రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు మొదటి పరీక్ష కేంద్రంలో 13 మంది ఆబ్సెంట్ రెండవ పరీక్ష కేంద్రంలో 5ఆబ్సెంట్ అయ్యారని మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు విద్యార్థులు మొత్తం 740 మంది పరీక్ష రాశారని జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలో నీట్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జేఎన్టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్ కొడిమ్యాల తహసిల్దార్ రమేష్ సీఐ ఎస్సైలు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...




కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపేట్ 2011- 12లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో ఆదివారం ఘనంగా జరిగింది. తమకు విద్యను బోధించిన ఆనాటి ఉపాధ్యాయులను, విద్యార్థులు కలుసుకొని వారితో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకుని గురువులను సన్మానించి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువు ముక్కర్ల లాలయ్య 63వ పుట్టినరోజు సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి వారిచే కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను తీసుకువచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పూర్వ విద్యార్థి మల్లేష్ యాదవ్ తోటి విద్యార్థులను గురువులు, సిబ్బంది అభినందించారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం సస్యశ్యామలంగా పాడిపంటలతో తులతూగేలా ఆశీర్వదించాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లె నర్సయ్య ఎడమల ఏకాంబరం పెదగిరి సతీష్ సంధి రెడ్డి అనంతరెడ్డి నాగులపల్లి జై రెడ్డి డాక్టర్ సురేష్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం... ప్రిన్సిపాల్ కృష్ణమోహన్



తుంగతుర్తి/ శాలిగౌరారం, మే 4, (వుదయం ప్రతినిధి):శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి 20 తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి గ్రూపులలో ఎంపికైన విద్యార్థుల జాబితాను ఈనెల 26న వెబ్సై ట్లో ఉంచుతామని, 27 నుంచి 31వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన నవీన్

కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీ సాయి న్యూ లైఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్యోతి అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతుండగా కోరుట్ల పట్టణ శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ సభ్యులు సామాజిక సేవకులు వాసాల నవీన్ విషయం తెలుసుకొని నవీన్



స్వచ్ఛందంగా మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది అత్యవసర సమయంలో 8వ సారి రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన నవీన్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ సభ్యులు రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను పేషెంట్ బంధువులు స్నేహితులు అభినందించారు

# మృతదేహంపై పూలమాల వేసే శ్రద్ధాంజలి.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం మే 4 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన తలగంపల రాజశేఖర్(31) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతదేహాన్ని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకట మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మర్రి రామస్వామి, బోడ పూలునాయక్, నీలం సాంబయ్య, మేడిద కుమార్, వద్దే రాజశేఖర్, తరాల శీను, నేలమర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట, మే 04 (వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు అందించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మిట్టపల్లి లోని శివరామకృష్ణ రైస్ మిల్, ఇటిక్యాల, గుల్లకోట, మిట్టపల్లి గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపు సమయంలో మిల్లుకు వచ్చిన వాహనాల నుండి ధాన్యమును త్వరగా దిగుమతి చేసుకొని వెంటనే వాహనాలను తిరిగి పంపించే విధంగా సహకరించాలని తెలిపారు. ధాన్యం దిగుమతిలో అవసరమైతే హమాలీల సంఖ్య పెంచాలని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని రైస్ మిల్లులతో పాటు కరీంనగర్ లోని రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా రైస్ మిల్లర్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి .!

## - కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి సురేష్ లాల్





హనుమకొండ, మే 04(వుదయం జిల్లా ప్రతినిధి) :సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు సంఘటనలను రాజకీయం ఒక చిత్రాన్ని ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబింబించాలని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022బి2024 జర్నలిజం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంకు దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు, సమావేశానికి ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేదరికం నిరక్షరాస్యత ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తవన వడాలని ప్రొఫెసర్ బి సురేష్ లాల్ ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలని ఆయన చెప్పారు. ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేధ (ఏ ఐ) మిషన్ లర్నింగ్ (ఎం ఎల్) మీడియా స్వరూపంలో మార్చేశాయనీ బి సురేష్ చెప్పారు. గౌరవ అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాల న్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజం కోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు తెలంగాణలోని వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం కు చెందిన డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. వరంగల్ లోని జనధర్మ, వరంగల్ వాణి దినపత్రికలను తాను లెటర్ ప్రెస్ లో చూసానని ప్రస్తుతం డిజిటల్ మీడియాను చూస్తున్నానని డాక్టర్ వెంకటరమణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం కోర్స్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు, పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది ప్రనుప్,విద్యార్థులు ఈర్ల కుమార్, దుబాసి రవీందర్,బి కమలాకర్,పున్నంచందర్,సునీత,మహోన్నత, కే బాబురావు,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి.

- -పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనం విడుదల చేయాలి
- -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీకి వినతి
- -స్థానిక శాసనసభ్యులు కూచుకుల్లా రాజేష్ రెడ్డి- సీఎం దృష్టికి తీసుకెళ్తా
- -అతిథి అధ్యపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ





నాగర్ కర్నూల్ మే 04 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా 1654 మంది అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నారని తక్షణమే వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాన్ని విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అతిథి అధ్యపక సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారికి విన్నవించారు. అనంతరం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి గారికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సానుకూలంగా స్పందించి వారు మాట్లాడుతూ మీ సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మీకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అనంతరం అతిథి ఆధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ ఇతర ఉద్యోగులతో సరిసమానంగా మేము కూడా పని చేస్తున్నప్పటికి డిసెంబర్ నుంచి మార్చి వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేస్తూ మరియు రెగ్యులర్ అధ్యాపకుల వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులకు అడ్జస్ట్మెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మొన్న విడుదలైనా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉన్నత ఫలితాలను సాధించేందుకు సాధారణ విద్యార్థుల సైతం అద్భుత ఫలితాలు సాధించేందుకు అహర్నిశలుగా శ్రమించామని అన్నారు. అతిథి అధ్యాపకుల బ్రతుకులు అధ్వానంగా మారాయని, కుటుంబాన్ని పోషించుకోలేక, ఉద్యోగం ఉంటుందో పోతుందో, అనే సందిగ్ధంలో, సతమతమవుతూ అరచేతుల్లో ప్రాణాన్ని పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ దినసరి కూలీలుగా కాలం వెళ్ళదీయాల్సిన దీన దుస్థితి తలచిందన్నారు. ప్రధానంగా ప్రస్తుతం మమ్మల్ని వెంటాడుతున్న రెండు సమస్యలు తక్షణవే పరిష్కరించగలరు. అధ్యాపకుల నియామకము తో డిస్టర్స్ అయ్యే వారిని సీనియారిటీ ప్రకారము మల్టీ జోనల్ ప్రకారం అడ్జస్ట్మెంట్ చేయడం. డిసెంబర్ నుంచి మార్చి వరకు పెండింగ్లో వున్న 04 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి. ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి ఆధ్యాపకులను యధావిధిగా కొనసాగింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ, ఐద్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందికొండ గీత తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి శ్రీనివాస్ మృతి పట్ల మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సంతాపం...



మెట్ పల్లి మే 04 (వుదయం విలేకరి) అనారోగ్యంతో మృతి చెందిన మెట్ పల్లి విలేకరి దాసం శ్రీనివాస్ మృతిచెందడం పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా మెట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు పట్టణంలోని మెట్పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలవూలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ గౌరవాధ్యక్షులు ఆగ సురేష్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా కోశాధికారి ఎస్ కె మక్సుద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమియొద్దీన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్ పోనుగాని మహేందర్ ఆదిల్ పాషా భాశెట్టి హరీష్ ఎండి సోహెల్ ఎండి హైమద్ ముత్యాల రమేష్ సిద్ధికి హుస్సేన్ సిరికొండ విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సతీష్ గౌడ్ జన్మదిన వేడుకలు

### రక్త దానం చేసిన యువకులు



ఎండపల్లి,మే 04(వుదయం విలేఖరి): మండలంలోని రాజారాంపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సతీష్ గౌడ్ అధ్వర్యంలో 20 మంది యువకులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేయడం అభినందనీయం అని అన్నారు. ఆనంతరం సామాజిక సేవకుడు మంతెన సంజీవ్ మాట్లాడుతూ ఎన్నో సహాయ కార్యక్రమాలు చేస్తూ యూత్ ఐకాన్ గా నిలిచిన సతీష్ గౌడ్ నేటి యువత కు ఆదర్శనీయం అన్నారు. ఆనంతరం రాజారాం పల్లి స్వగృహం లో యువకుల మధ్య కేక్ కట్ చెసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నంగ రమేష్,మంతెన సంజీవ్ భోగ అనిల్, విఘ్నేష్, నవీన్, విజయ్, మనోజ్, పవన్, సాయి కుమార్, అంజి, ఎట్క కే ఫౌండేషన్ ఆర్గనైజర్ బుర్ర బాబు గౌడ్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరం.

### ఎమ్మెల్యే కె. పి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి),125 – గాజుల రామారం పరిధి ఉషోదయ కాలనీ ఫేజ్ 2 లో దాదాపు 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన విఘ్నేశ్వర పార్క్, సమగ్ర పార్క్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదభరితమైన వాతావరణానికి, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, ఉషోదయ కాలనీ ఫేజ్ – 2 అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణప్రాసనకు రోజురోజుకు పెరుగుతున్న అపూర్వ స్పందన.

-స్వర్ణ ప్రాసన వల్ల అనేక ప్రయోజనాలు...
-స్వర్ణప్రాసన అమృతంలా పని చేస్తుంది...
-డాక్టర్ గంప లక్ష్మీ నరేష్



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లోనే కాకుండా ఇప్పుడు జగిత్యాలలో కూడా ప్రారంభించినట్లు తెలిపారు స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాసన యొక్క ప్రయోజనాలు మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్వను పెంచుతుందని రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని శారీర కణజాలాలను పునరుజ్జీవింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని ఆదివారం నిర్వహించగా స్థానిక పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది చిన్నారులు ఇట్టి స్వర్ణపాసన వినియోగించుకోవడం జరిగిందని తరచూ జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అస్వస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు ఇట్టి స్వర్ణ ప్రాసన వలన అనేక లాభాలు ఉన్నాయని గతంలో పూర్వీకులు దీనిని ఉపయోగించే వారిని ప్రస్తుతం డాక్టర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు మళ్లీ స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని చేపట్టి చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున కోరుట్ల జగిత్యాల పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొవాలని మీ యొక్క పిల్లలకు తరచూ వచ్చే దగ్గు జలుబుల నుండి ఉపశయనం పొందడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు స్వర్ణప్రాసన వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు

## తమకు న్యాయం చేయాలి

### -మహిళలు ప్లకార్డులతో నిరసన



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్: ప్రభుత్వ సంకల్పానికి తూట్లు పొడుస్తు ఆసామీ,భూస్వాములకు ఇందిరమ్మ ఇల్లు కట్టబెడుతున్నట్లు ఆ గ్రామ స్థానికులు ఆరోపిస్తున్నారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు గందరగోళానికి దారితీస్తుంది. అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూస్వాములు,భవనాలు కలిగినోళ్లను లబ్ధిదారులుగా గుర్తించారని ఆరోపించారు.గూడు లేని,రెక్కాడితే డొక్కాడని నిరుపేదలను విస్మరించారని పందిరి రమాదేవి,గంధసిరి భద్రకాళి,గోరు శిరీష ప్లకార్డులతో ఇండ్ల ముందు నిరసన తెలిపారు.ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ చొరవ చూపి తమకు ఇందిరమ్మ గూడు కల్పించాలని వేడుకుంటున్నారు.

## ఉపముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల యుగంధర్



మే 4 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ జిల్లాలోని పలు సమస్యలపై చర్చించారు దీనికి సానుకూలంగా ఉప ముఖ్యమంత్రి స్పందించినట్లు ఆయన తెలియజేశారు

## అమ్మ చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం.



మేట్ పల్లి మే 04 (వుదయం విలేఖరి) మేట్ పల్లి పట్టణంలో గల అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవ వేడుకల సందర్భంగా సిబ్బందిని శాలువాలతో సన్మానించిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం చుట్టు ముట్టినప్పుడు మేమున్నామంటూ ప్రాణాలకు తెగించి మనల్ని కాపాడే వారే అగ్నిమాపక సిబ్బందని అన్నారు ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సార్ వాళ్ళతో సిబ్బందిని సన్మానించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఎండి వహీదుల్లా ఖాన్ మధుకర్ రంజిత్ చంద్రశేఖర్ నరేష్ మహర్షి నికిల్ రంజిత్ కుమార్ లు పాల్గొన్నారు

## రెండోసారి స్టేట్ ర్యాంక్ సాధించిన ఆపిపా.

### బైపిసిలో ప్రతిభ కనబరిచిన రష్ద ఆఫీఫా...అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం...



మెట్ పల్లి మే 04 (వుదయం విలేకరి) మెట్ పల్లి పట్టణానికి చెందిన పట్టణానికి చెందిన షైక్ సాజిద్ ఫాతిమా ల కూతురు ఆఫీఫా రాష్ట్రంలో బైపిసి విభాగంలో స్టేట్ రెండవ ర్యాంక్ లో ఇంటర్మీడియట్ లో 440 మార్కులకు 433 మార్కుల సాధించి 2024 లో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించింది ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాల్లో 1000 మార్కులకు 983 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 8వ ర్యాంకు సాధించడంతో పాటు రవీంద్ర బాలికల కాలేజీలో టాపర్ గా నిలిచింది ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని సాల్వతో సన్మానించారు కుటుంబ సభ్యులు కాలేజి యాజమాన్యం పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు

## రెండోసారి స్టేట్ ర్యాంక్ సాధించిన ఆపిపా.

### బైపిసిలో ప్రతిభ కనబరిచిన రష్ద ఆఫీఫా...అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం...



మెట్ పల్లి మే 04 (వుదయం విలేకరి) మెట్ పల్లి పట్టణానికి చెందిన పట్టణానికి చెందిన షైక్ సాజిద్ ఫాతిమా ల కూతురు ఆఫీఫా రాష్ట్రంలో బైపిసి విభాగంలో స్టేట్ రెండవ ర్యాంక్ లో ఇంటర్మీడియట్ లో 440 మార్కులకు 433 మార్కుల సాధించి 2024 లో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించింది ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాల్లో 1000 మార్కులకు 983 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 8వ ర్యాంకు సాధించడంతో పాటు రవీంద్ర బాలికల కాలేజీలో టాపర్ గా నిలిచింది ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని సాల్వతో సన్మానించారు కుటుంబ సభ్యులు కాలేజి యాజమాన్యం పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు

## తక్షణమే స్పందించి... ప్రాణాలు కాపాడారు.




జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లాకు చెందిన గణపతి బీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోళ్ల వాగు దగ్గర పీతలు పట్టడానికి వచ్చి పాము కాటుకు గురికాగా అర్ధరాత్రి సమయంలో డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించగా వెంటనే స్పందించిన బీర్పూర్ ప్రొబిషనరీ ఎస్ఐ రాజు తన సిబ్బందితో కలిసి పాముకాటుకు గురైన వ్యక్తిని అటవీ ప్రాంతం నుండి సురక్షితంగా 108 అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆపద సమయంలో వెంటనే స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడినందుకు ప్రొఫెషనల్ ఎస్సై రాజు సిబ్బందిని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు

## దమ్మపేట లో ప్రారంభమైన తిరునాళ్లు మహోత్సవం





మే 4 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో నాలుగో తారీఖు ఆదివారం నుండి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి 28వ తిరునాళ్ల మహోత్సవం ప్రారంభమైంది ఆదివారం ఉదయం మున్నూరు కాపు సంఘం మరియు దమ్మపేట కమిటీ వారి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి కిరణ తిరునాళ్ల మహోత్సవం ప్రారంభమైనట్లు కమిటీ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు సాయంత్రం సినిమా కల్చరల్ ప్రోగ్రామ్స్ జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిన్న శెట్టి సత్యనారాయణ, మురహరి నాగరాజు, చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్న శెట్టి చిట్టిబాబు, చిన్న శెట్టి అప్పారావు, రాము, కోరుకొండ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డీకే అరుణమ్మ పుట్టినరోజు వేడుకలు






మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ పుట్టినరోజు వేడుకలు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఆమెకు శాలువాతో సన్మానం నుంచి ఘనంగా కేకు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు మరియు ఆత్మకూరు రోడ్డుకు భారత్ పెట్రోల్ బంకు ప్రారంభించారు కార్యకర్తను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవంతుని కృపతో మంచిగా ఉండాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో తృతీయ స్థానం సాధించిన బాలికల జట్టు



జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) గత మూడు రోజులుగా స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జగిత్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికల రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెన్ను వెంకటేష్ తెలిపారు ఈ పోటీలలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం సాధించగా సిద్దిపేట జిల్లా రెండవ స్థానంలో జగిత్యాల జిల్లా తృతీయ స్థానంలో నిలవడం జరిగిందన్నారు ఈ ముగింపు కార్యక్రమానికి జగిత్యాల జిల్లా మున్సిపల్ కమిషనర్ స్పందన విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇండియా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శోభన్ బాబు తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ చెట్పల్లి సుధాకర్ వివిధ జిల్లాల కార్యదర్శి గంగమోహన్ నాగిరెడ్డి శ్యామ్ సుందర్ శర్మ గౌతమ్ మణిదీప్ ప్రశాంత్ గంగాధర్ రాజశేఖర్ జమీల్ సామంత్ విజ్ఞాన్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం...

### -గురువులను సన్మానించిన వేళ



సూర్యాపేట, ముకుందాపురం, మే 4 (వుదయం ప్రతినిధి): మునగాల మండలం ముకుందాపురం గ్రామ జెడ్పీ హెచ్ పాఠశాల 2003–2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆనాటి విద్యార్థి సైదులు మృతిచెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆనాటి ఉపాధ్యాయులను పుష్ప గుచ్చాలు చల్లి సగర్వంగా ఆహ్వానించారు. ఆనాటిజ్ఞాపకాలు విద్యార్థులుగా ఒక్కొకరు గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటికి విద్యార్థులు నేటి విద్యాలయాల్లో కనిపించడం లేదన్నారు. ఉపాధ్యాదులంటే భయం, గౌరవం, ఉండేది ఈనాడు విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు భయపడే పరిస్థితి ఉందన్నారు. మన పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎందరో ఉన్నత ఉద్యోగములో ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటిజ్ఞాపకాలు గుర్తుచేసుకుని ఆనందించారు. జీవితంలో ఎవరికి కష్టం వచ్చినా ఒకరికొకరు అండగా నిలవనుకున్నారు. ఆనాటి రోజులే బాగుండేదని బాల్యంలో ఉన్న ఆనందం అనుభూతి నేటికి మరువలేనిదని అనుకున్నారు. కార్యక్రమంలో మాజీ హెడ్మాస్టర్ , నారాయణ రావు, అప్పారావు, చిలుకూరు హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి, అనంతరాములు, శ్రీనివాస్ రావు, సత్యనారాణ, ఫరీద్దీన్, నారాయణ రెడ్డి పాల్గొన్నారు

## మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయించిన

### ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్



అలంపూర్ మే 4 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఈడిగోనిపల్లి గ్రామంలో చాలా రోజుల నుంచి మంచి నీళ్లు లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బడేసాబ్ యాదవ్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజలు కష్టాలను తెలుసుకొని వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు నీటి బాధలు తీరుస్తున్నందుకు సంపత్ కుమార్ కు ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే గ్రామ కాంగ్రెస్ నాయకులు మినరల్ వాటర్ ప్లాంట్ ప్రొసిడింగ్ కాపీని అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద వీరన్న, దయ్యం నాగన్న, లింగం సోమన్న, కుర్వ ఉరుకుందు, తిప్పన్న, కృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భవాని మాత విగ్రహ ప్రతిష్ట కు 25వేల విరాళం



అందోల్ , మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల పరిధిలోని గొల్ల కుంట పంచాయతీ లో భవాని మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిక్షపతి హాజరై ఆలయ అభివృద్ధికి 25వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత మూడు రోజులుగా భవాని మాత సేవలాల్ మహారాజ్ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది.దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేషన్ చైర్మన్ ను తాండ వాసులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తాజ మాజీ ఎంపీపీ అనిల్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు కాశీనాథ్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింలు, శివరాం రాథోడ్, మోహన్ రాథోడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు ఫోటో ఫైల్ 1.భవాని మాత విగ్రహ ప్రతిష్ట కు 25వేల విరాళం అందజేస్తున్న దృశ్యం

# జిల్లాలో నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిబిరాలు

**-జిల్లా వ్యాప్తంగా 29 పాఠశాలలు ఎంపిక, ఒక్కో పాఠశాలలో 100 మంది విద్యార్థులకు అవకాశం**
**-ఒక్కో పాఠశాలకు 50 వేలకు రూపాయలను రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపు**










నాగర్ కర్నూల్ మే 05(వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 5 నుంచి 19 వరకు విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లాలో 29 పాఠశాలలను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, ఇండోర్ గేమ్స్, చిత్రలేఖనం, పెయింటింగ్స్, యోగా, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్, కమ్యూనికేషన్ స్కిల్స్, యోగా, చేతిరాత తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు.. వేసవి శిబిరాల కోసం జిల్లాలో 29 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసిన, ఒక్కో శిబిరంలో 100 మంది విద్యార్థుల చొప్పున, 2900 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఉదయం 8 నుంచి 11 గంటలవరకు శిబిరాలు కొనసాగుతాయి. విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను నిర్వాహకులే సమకూర్చుతారు. ఒక్కో శిబిరానికి నలుగురు వలంటీర్లు.. ఒక్కో వేసవి శిబిరంలో నలుగురు వలంటీర్లనుని యమించనున్నారు. హెచ్ఎం, సీనియర్ టీచర్ పర్యవేక్షణలో ఈశిబిరం కొనసాగనుంది. డీఈఓ, మండల విద్యాశాఖాధికారులు కూడా శిబిరాన్ని పర్యవేక్షిస్తారు. ఒక్కో వలంటీర్కు మూడు.3వేలు చొప్పున చెల్లిస్తారు. విద్యార్థులకు స్నాక్స్.. వేసవి శిబిరాలకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ సమగ్రశిక్ష నిధుల నుంచి రూ.14 లక్షల 50వేల నిధులు కేటాయించింది. ఒక్కో శిబిరానికి రూ.50 వేల చొప్పున నిధులు ఇవ్వనున్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున కేటాయించి స్నాక్స్ అందించనున్నారు. ఉడకపెట్టిన పల్లీలు, పండ్లు అందజేస్తారు. కుక్కు కూడా నియమించుకొని వీటిని అందించాల్సి ఉంటుంది. కుక్కు కూడా రెమ్యునరేషన్ చెల్లిస్తారు. డ్రాయింగ్కు కావాల్సిన చార్టులు, ఇండోర్ గేమ్కు సంబంధించిన ఉపకరణాలకు ఒక్కో విద్యార్థికి రూ.100 చొప్పున కేటాయించి ప్రధానోపాధ్యాయులు ఖర్చు చేస్తారు. ఈ పాఠశాలల్లో వేసవి శిబిరాలు.. అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ అచ్చంపేట బాలుర ఉన్నత పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ అమ్రాబాద్ బాలుర, జడ్.పి.హెచ్.ఎస్ బల్మూర్, జడ్పీహెచ్ఎస్ చారగొండ, జడ్పీహెచ్ఎస్ జూపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ మాచర్ల, జడ్పీహెచ్ఎస్ తాండ్ర, జడ్.పి.హెచ్.ఎస్ కోడేరు, జడ్పీహెచ్ఎస్ రాజాపూర్, జడ్పీహెచ్ఎస్ జీఎం కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలికల కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ లింగాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్, జడ్పీహెచ్ఎస్ బాలుర నాగర్ కర్నూల్, జడ్.పి.హెచ్.ఎస్ పదరా, జడ్.పి.హెచ్.ఎస్ నంది వడ్డేమాన్, జడ్.పి.హెచ్.ఎస్ దేవల్ తిరుమలాపూర్, జడ్పీహెచ్ఎస్ సాతాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలుర పెంట్లవెల్లి, జడ్.పి.హెచ్.ఎస్ తాడూర్, జడ్పీహెచ్ఎస్ తెలకపల్లి, జడ్పీహెచ్ఎస్ తిమ్మాజీపేట తెలుగు మీడియం, జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పునుంతల, జడ్.పి.హెచ్.ఎస్ ఘుజురా, జడ్పీహెచ్ఎస్ పోల్కంపల్లి, జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్, జడ్పీహెచ్ఎస్ వెల్దండ ఎంపిక చేసిన 29 పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. విద్యార్థులు వినియోగించుకోవాలి వేసవి శిబిరాలను 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలి. శిబిరాలను సజావుగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు, సీనియర్ టీచర్లు చర్యలు తీసుకోవాలి. ఈ వేసవి శిక్షణా తరగతులను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తాం. జిల్లాలో 29 ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక చేసిన ఒక్క పాఠశాలల్లో 100 విద్యార్థులకు అవకాశం కల్పించాం. ఒక్కో పాఠశాలకు 50 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ వేసవి శిఖరాలు స్పష్టమైన లక్ష్యాలను సాధించాలి ఈ వేసవి శిబిరం ద్వారా పిల్లలు ఏమి నేర్చుకోవాలి, ఏమి చేయగలరు, మరియు శిబిరం ముగిసే సమయానికి వారిలో ఎలాంటి మార్పులు రావాలి అనేవి స్పష్టంగా ఉండాలి. ఆసక్తికరమైన కార్యకలాపాలు,పిల్లల వయస్సు, ఆసక్తులకు అనుగుణంగా విభిన్న కార్యకలాపాలను నిర్వహించాలి. శిబిరం జరిగే స్థలం సురక్షితంగా ఉండాలి మరియు పిల్లలకు ఏ ప్రమాదం లేకుండా చూసుకోవాలి. తల్లిదండ్రులతో సమన్వయం శిబిరం గురించి తల్లిదండ్రులకు పూర్తి సమాచారం అందించాలి మరియు వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. సిబ్బంది పిల్లలతో ఎలా వ్యవహరించాలో, వారికి ఎలా సహాయం చేయాలనే దానిపై శిక్షణ ఇవ్వాలి. శిబిరం గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా వారిని ఆకర్షించాలి. నాగర్ కర్నూల్ డిఇఓ ఏ రమేష్ కుమార్

# కేంద్ర ప్రభుత్వం కులగణన జనగణన చేపడుతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం.

**-ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్లెక్సీకి పాలాభిషేకం.**
**-బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్.**



ఖానాపురం మే 4 (వుదయం ప్రతినిధి) దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర మంత్రిమండలిలో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయమని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి క్రింది బస్టాండు కూడలిలోని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లెక్సీకి బిజెపి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కలకోటి సహదేవ్, అనబత్తుల విజయ్, ఉపాధ్యక్షులు మండవ నరేష్, కోడిమ్యాల యాకస్వామి, మండల కోశాధికారి మండవ కనకదుర్గ, నాయకులు సామా మల్లారెడ్డి, లింగాబత్తుల యకస్వామి, నార్లపురం పాపయ్య, కోయేటి శ్యామ్, షేక్ ఖలీల్, బానోత్ అనిల్, నరగొని సాయి తదితరులు పాల్గొనారు.

## కమ్యూనిస్టు రామస్వామి మార్గంలో ముందుకు సాగాలి

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**
**ప్రముఖ రచయిత్రి శ్రీ ఊహకు అవార్డు ప్రదానం**
**ముఖ్యఅతిథులుగా పాల్గొన్న**
**ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటివెంకన్న**
**ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ మే 04(వుదయం ప్రతినిధి) జీవితాంతం కమ్యూనిస్టుగా పేదప్రజల పక్షాన వున్న కందికొండ రామస్వామిని కమ్యూనిస్టు రామస్వామి గా పేరొందిన ఆయన మార్గంలో మనమందరం నడిచి సోషలిస్టు వ్యవస్థ రావడానికి కృషి చేయాలని తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని సింగిల్ విండో సమావేశం హాల్ లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వెదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కామ్రేడ్ కందికొండ రామస్వామి స్మారక పురస్కారం ప్రదానకార్యక్రమం సంస్థ కార్యదర్శి పి.వహీద్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటివెంకన్న, ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డిలు పాల్గొన్నారు ఈ అవార్డుకు ఎంపికైన బల్కావ్ బ్యాక్ ప్యాక్ కథలు పుస్తక పరచయత్రి శ్రీ ఊహ కు జాన్ వెస్లీ, గోరటివెంకన్న, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కందికొండ రామస్వామి కుటుంబ సభ్యుల చేతులమీదుగా అవార్డు ను ప్రదానం చేశారు. ఆమెను శాలువతో సత్కరించి 10000/-పదివేల నగదు బహుమతి అందచేశారు. ఈ సందర్భంగా సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వివరిస్తూ ఆ పోరాటం మహోత్తరమైనదని,అందులో కందికొండ రామస్వామి కొరియర్ గా పనిచేసి బాసటగా నిలిచి కమ్యూనిస్టు పార్టీని సీపీఎంలో ఉ ంటూ అభివృద్ధికి పార్టీ విస్తరణకోసం కృషిచేశారని అన్నారు. ఆయన జీవించినంతకాలం కమ్యూనిస్టు పార్టీలోనే ఉండటం గొప్ప విషయమని కోనియాడారు.ఆయన స్ఫూర్తిని చైతన్యాన్ని తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈఅవార్డు నెలకొలిపిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ గోరటివెంకన్న మాట్లాడుతూ కందికొండ రామస్వామి ఆదర్శమైన జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని కులమతాలతో సంబంధం లేకుండా తనను ఆదరించాడని ఆయనను మరువలేమని నేడున్న పరిస్థితుల్లో కమ్యునిజమే అజేయమని అన్నారు రామస్వామి అవార్డు రాష్ట్రంలో చాలా గొప్పదని ప్రతిఏటా సాహిత్యంలో కవులకు కథకులకు ఇవ్వడం ఇటువంటి సభలు నిర్వహించడం చర్చలు చేయటం మార్పునకు పునాదని దీనిని కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రామస్వామి స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలలో నీతిగా ఉ ండెందుకు నేటి రాజకీయాలలో ముందుకు సాగాలని కోరారు. నాగర్ కర్నూల్ అభివృద్ధికి కృషిచేస్తున్నానని విద్యా వైద్యం, వ్యవసాయ రంగాల పురోగతికి నాగర్ కర్నూల్ కేంద్రంగా ఉండేందుకు కృషిచేస్తున్నానని అందరు సహకరించాలని కోరారు. అవార్డు కు ఎంపికైన బల్కావ్ బ్యాక్ కథల పుస్తకాన్ని కవి ఎదిరెపల్లి కాశన్న సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో కందికొండ మోహన్ ,మార్కెట్ చైర్మన్ రమణారావు,మాజీ జెడ్పీటీసీ నారాయణ గౌడ్, జెట్టి ధర్మరాజు, వంకేశ్వరం నిరంజన్, బోనాసి రాములు,సీపీఎం నాయకులు వర్ధం పర్వతాలు, ఆర్.శ్రీనివాస్ లు,కందికొండ గీతమ్మ ,అబ్దుల్లా ఖాన్ ,గుడిపల్లి నర్సింహారెడ్డి,ఇంద్రకల్ వెంకటయ్య, వనపట్ల సుబ్బయ్య ముచ్చర్ల దినకర్,ఖాజా, బాల్ రాం,వెంకట్ పవార్, హెచ్.రమేష్ బాబు,యోగానందం ,కాశీదాసు, దేవరపాగ కృష్ణయ్య,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు .

## భగత్ సింగ్ విగ్రహావిష్కరణ బహిరంగ సభను విజయవంతం చేయండి



నారాయణపేట టౌన్ మే 04 (వుదయం ప్రతినిధి) కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని( పి వై ఎల్ ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె.కాశీనాథ్ , పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్ కోరారు.నారాయణపేట జిల్లా మక్తల్ లో పి డి ఎస్ యు, పి వై ఎల్, సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈనెల 5న కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కు సంబంధించిన వాల్ పోస్టర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ(ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కెంచె నారాయణ, (టి యు సి ఐ )జిల్లా కార్యదర్శి బి నరసింహ , జిల్లా సహాయ కార్యదర్శి ఏ.నరసింహ , (పిఓడబ్ల్యూ )జిల్లా కార్యదర్శి సౌజన్య ,(పి వై ఎల్ ) జిల్లా నాయకులు బాలు , పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి



నారాయణపేట టౌన్ మే 04 (వుదయం ప్రతినిధి) శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై భగీరథ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. సి. అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సగర సంఘం నాయకులు మల్లికార్జున్, నర్వ చెన్నయ్య సాగర్, విజయ్ సాగర్, నిడుగుర్తి శంకర్, ధన్వాడ శంకరయ్య, నర్వ రామకృష్ణ, కడేచూర్ అంజి, మన్నె నారాయణ, ఆనంద్, బుసన్న, రాజబాబు, సురేందర్,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి...




కుత్బుల్లాపూర్, మే 4,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ రోడ్డు నెంబర్ 6 లో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, 3 ఫేజ్ లైన్, పాత స్తంభాల మార్పు నూతన సీసీ రోడ్డు, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలనీ కోరుతూ డివిజన్ ప్రజల తరపున ఎమ్మెల్యే కేపీ వివేకానంద కు ఎన్ఎంసి బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎన్ఎంసి కమీషనర్ సాబెర్ అలీకి ఆదేశాలు జరిచేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు 16వ డివిజన్ అధ్యక్షులు ఖాదరయ్య, సలీమ్, చెన్న కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి

వెల్దండ మే 4 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి హరికిషన్ నాయక్ నూతన గృహప్రవేశ చిన్నారుల పుట్టు పంచల శుభకార్య వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, పర్వత రెడ్డి, మోతిలాల్ నాయక్,, మట్ట వెంకటయ్య గౌడ్, నాగులు నాయక్, ప్రశాంత్ రెడ్డి, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## జిల్లాలో సజావుగా ముగిసిన నీట్ పరీక్ష

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా మే04(వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజీవ్ నగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు 1 వేయి 204 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 1 వేయి 166 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం పూర్తి బందోబస్తు మధ్య తరలించడం జరిగిందని తెలిపారు.

# మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజలు.

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల.**



ఖానాపురం మే 4 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంతోపాటు కొత్తూరు గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ఆయా లబ్ధిదారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము కొరకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోతు నరసింహనాయక్, ఎడ్ల బిక్షంరెడ్డి, నాయకులు కోరే రాములు, మజ్జిగ అశోక్, అజ్మీర రాజు, ఆరే సంపత్, జాటోత్ బద్రు, రవీందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 2 వేలు ఆర్థిక సహాయం గ్రామ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.



ఖానాపురం మే 4 (వుదయం ప్రతినిధి) మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని వెలమ సంక్షేమ సంఘం సభ్యుడు కత్తాల వెంకటయ్య కుమారుడు కత్తాల కాంతారావు ఇటీవలే మృతి చెందగా మృతుని కుటుంబాన్ని గ్రామ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ వెలమ సంక్షేమ సంఘంలో ఉన్న కుటుంబాలలో చనిపోయిన ప్రతి ఒక్కరికి వెలమ సంక్షేమ సంఘం నుండి 2వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం కమిటీ ప్రధాన కార్యదర్శి అడ్డూరి మోహన్ రావు, సహాయ కార్యదర్శి కత్తాల సంపత్ రావు, గౌరవ సభ్యులు నాగినేని వెంకటేశ్వర్ రావు, కోదాటి విద్యాసాగర్ రావు,పాలేపాటి సంపత్ రావు, కత్తల వెంకటేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, కత్తాల మాధవరావు కత్తాల సుధాకర్ రావు, బొంపల్లి వెంకటేశ్వరరావు కత్తాల సోమేశ్వర్ రావు తక్కలపల్లి నరసయ్య,కత్తాల రాములు, కత్తల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి బిజెపి మండల కమిటీ ఎన్నిక.

**బిజెపి మండల అధ్యక్షుడు అశోక్.**



ఖానాపురం మే 4 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయి మండల కమిటీని నియమించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ తెలిపారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గంలోని సంఘటన సంరచనా పర్వ్ లో భాగంగా జిల్లా ప్రబారి ఉప్పరి రమేష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సలహా సూచన మేరకు పూర్తిస్థాయి బిజెపి మండల కమిటీని నియమించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు తెలిపారు. పూర్తి స్థాయి బిజెపి మండల కమిటీ మండల బిజెపి అధ్యక్షుడు రాధారపు అశోక్, ప్రధాన కార్యదర్శులు కలకోటి సహదేవ్, అనుబతుల విజయ్, ఉపాధ్యక్షులు మండవ నరేష్,గోలి అరవింద్ రెడ్డి, కొడిమల్ల యాకస్వామి, వేల్పుల చంద్రశేఖర్, కార్యదర్శులు గొంది కిరణ్, అట్టికే సునీత, రాదరపు రమేష్, బెల్లం శ్రావణి, కోశాధికారి మండవ కనకదుర్గ లతో పూర్తిస్థాయి కమిటీని నియమించినట్లు తెలుపుతూ బిజెపి మండల పూర్తిస్థాయి కమిటీని నియమించినందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, పూర్తిస్థాయి మండల నూతన కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లింగాబత్తుల యకస్వామి, సామా మల్లారెడ్డి, కోయ్యెడి శ్యామ్, ఎస్.కె ఖాలీల్, నార్లపురం పాపయ్య, బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# చింతరేవుల ఆంజనేయ స్వామికి 100 తులాల వెండి బహుకరించిన

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి**




గద్వాల మే 04 (వుదయం ప్రతినిధి) ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పెద్ద చింతరెవుల శ్రీ ఆంజనేయ స్వామిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు స్వామి వారికి 100 తులాల వెండి బహుకరించి ప్రతెక్య పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు ఆలయ అర్చకులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అర్చకులు ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు మీ కుటుంబపై ఎల్లపుడూ ఉండాలి అని కోరుకున్నారు శాలువాతో సన్మానించి చిత్రపటం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద చింతరేవుల స్వయంభు ఆంజనేయ స్వామి చాలా మహిమగల దేవుడు అని అన్నారు పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి చూపులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరి మీద ఉండి ఈ సంవత్సరం వర్షాలు పుష్కలంగా పడి రైతులు గద్వాల జిల్లా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని చింతరేవుల ఆంజనేయ స్వామిని మొక్కుకున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారులి

# దివి నుండి భువికి గంగను తీసుకువచ్చిన మహనీయుడు భగీరథుడు

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



మంచిర్యాల జిల్లా మే04(వుదయం ప్రతినిధి): తన ముత్తాతలకు స్వర్గ ప్రాప్తి లభించడానికి కఠోర తపస్సు చేసి దివి నుండి గంగను భూమికి తీసుకువచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సగరుని మునిమనవడు అయిన భగీరథుడు కఠోర తపస్సు చేసి గంగను భువికి తీసుకువచ్చాడని చరిత్ర చెబుతుందని అన్నారు. సగరుని వంశస్థులు భవన నిర్మాణ పనులు చేవడతారని, ఉప్పు విక్రయదారులుగా, కార్మికులుగా ఉ న్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. భవన నిర్మాణ రంగంలో శిక్షణ అందించి, అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని సగర కులస్తులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవుఫ్ ఖాన్, సాంఘిక సంక్షేమాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఈ. డి. దుర్గాప్రసాద్, సంక్షేమ అధికారులు, భగీరథ వంశస్థులు, డి. ఆర్. పి. లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయి.

**పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బడిబాట గ్రామసభ. హై స్కూల్ హెచ్ఎం చంద్రమౌళి.**



ఖానాపురం మే 4 (వుదయం ప్రతినిధి) ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన మెరుగైన సౌకర్యాలు విద్యార్థులకు ఉన్నాయని హైస్కూల్ హెచ్ఎం చంద్రమౌళి గ్రామస్తులకు విద్యార్థులకు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్తులకు హెచ్ఎం వివరించారు. ఈ సందర్భంగా బడిబాట గ్రామ సభ ద్వారా గ్రామస్తులను ఉద్దేశించి హెచ్ ఏం మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు విద్యార్థులను పంపించి విద్యార్థుల తల్లిదండ్రులు ఇల్లు ఒళ్ళు గుల్ల చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించి మెరుగైన విద్యా బోధన నేర్పే ఉపాధ్యాయ బృందం సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నోటు పుస్తకాలు బట్టలు మధ్యాహ్న భోజనము తదితర సౌకర్యాలు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కల్పిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్తులకు యువకులకు అన్ని పార్టీల నాయకులకు హెచ్ఎం తెలిపారు. ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదంతో గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉండే అన్ని రకాల సౌకర్యాలను వివరించుకుంటూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే పనులలో ఉపాధ్యాయ బృందం నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ స్వామి, ఉపాధ్యాయ బృందం, సిఆర్పి జేరిపోతుల భాస్కర్, పంచాయతీ కార్యదర్శి పులి స్రవంతి, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు స్వప్న, శారద, పాఠశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్లు మోతిలాల్, చంద్రమౌళి, నాయకులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరే సంపత్, కోరే రాము, భాషబోయిన వెంకటేశ్వర్లు, జై భీమ్ యూత్ అధ్యక్షులు వినోద్, జనతా యూత్ సభ్యులు నరేందర్, చేగువేరా యూత్ సభ్యులు, గణపతి సెంటర్ ప్రతినిధులు పోతురాజు కుమార్, అంగన్వాడి టీచర్ సంపూర్ణ, మహిళా సంఘాల ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభినయ శ్రీనివాస్ కు గద్దర్ ఐకాన్-3024 అవార్డ్



మే,4, (వుదయం) ప్రతినిధి మోత్కూర్ వాసి అభినయ శ్రీనివాస్ కు గద్దర్ ఐకాన్ –2024 అవార్డు దక్కింది. హైదరాబాదులోని బిర్లా మందిర్ ప్రాంగణంలోని భాస్కర్ ఆడిటోరియంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన సాయిఅలేఖ్య ఫౌండేషన్ వారి 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అభినయ శ్రీనివాస్ కు ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అవార్డులో కమిటీ అధ్యక్షురాలు అలేఖ్య మరియు పలువురు తెలంగాణ రచయితలు, గాయకులు అశేష సంఖ్యలో హాజరై ఉద్యమ,సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ ను అభినందించారు

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మే,4, (వుదయం ప్రతినిది) దేవరకద్ర మండల కేంద్రంలోని ఆదివారం నియోజవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కార్యకర్తలు భారీ ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు ఆయనని సన్మానించి కేకు కట్ చేసి ఎమ్మెల్యే ఇటువంటి జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవాలని వాళ్లు సూచచారు వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు పేట ఓ బి సి జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య మరియు మరికల్ మండల్ మాజీ యువజన నాయకుడు అంజిరెడ్డి తో పటు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎంపీ అరుణ జన్మదినం సందర్భంగా బ్రెడ్, పండ్లు పంపిణీ చేసిన

**బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి**



అలంపూర్ మే 4 (వుదయం ప్రతినిధి) అయిజ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రియతమ నాయకురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ జన్మదినం సందర్భంగా ఆదివారం ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లను బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ, ప్రదీప్ స్వామి, లక్ష్మన్ గౌడ్, లక్ష్మణ చారి, రాజశేఖర్, రఘు, తెలుగు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎం కి కలెక్టర్ అభినందన

కొత్తగూడెం, మే (ఎ.ఎం.ఎస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జూనియర్ కళాశాల, పాఠశాల ప్రాంగణంలో తీసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో ఓ సందులో తీసిన ఇంకుడు గుంతను చూసి ప్రధానోపాధ్యాయురాలు అయిన రవిలా దేవిని ఇక్కడ గుంత తీయడానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు.? ప్రధానోపాధ్యాయు రాలు ఆ సందులో ఇంకుడు గుంతకు నేను ప్లానింగ్ చేశాను సార్ అని, ఆ సందులో వచ్చి ఆగే వరద ప్రభావం గురించి ఇచ్చిన వివరవంతమైన సమాధానంతో ఆమెను కలెక్టర్ అభినందించారు.

# జనాభాకు రక్షిత మంచినీటి సదుపాయం

పటాన్చెరు, మే ఎ.ఎం.ఎస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ కృష్ణ బృందావన్ కాలనీలో 10 కోట్లతో నిర్మించిన 20 లక్షల లీటర్ల నూతన రిజర్వాయర్ ను శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. నూతన రిజర్వాయర్ ద్వారా 8 కిలోమీటర్ల పైప్ లైన్ తో 30, 000 జనాభాకు రక్షిత మంచినీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో రిజర్వాయర్ ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# ట్రాన్స్ ఫార్మర్లు, మోటార్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

దేవరకద్ర, మే 3(ఎ.ఎం.ఎస్): మహబూబ్ నగర్ జిల్లా భూత్ పూర్ మండలం ఇప్పలపల్లి లో నూతన ట్రాన్స్ ఫార్మర్లు, త్రాగునీటి మోటార్లను శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తాగునీటి వేసవిలో ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలు పరిష్కరించాలి

నారాయణఖేడ్, మే (ఎ.ఎం.ఎస్): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. సంగారెడ్డి మండలం ఫసల్ వాది శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సమస్యలను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ లేకపోవడంతో ఇక్కడి వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పాడు. సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపు కు అనూహ్య స్పందన



ఎండపల్లి(ధర్మారం),మే04(వుదయం విలేకరి): సంజీవిని హాస్పిటల్ ధర్మారం, మేడికవర్ ఆసుపత్రి కరీంనగర్ వారు సంయుక్తంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు కు అనూహ్య స్పందన లభించింది. ధర్మారం ఉమ్మడి,వెల్గటూర్, జూల పల్లి మండలాలకు చెందిన ప్రజలు, హెల్త్ క్యాంపు కు తరలిరాగా వైద్యులు సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు టూడి ఏకో,బీపీ, మధుమెహ వ్యాది వంటి పలు రకాల పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య సేవల పై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు, మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన వచ్చిందని,రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు తోడ్పడుతామని, సంజీవని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రశాంత్, మేనేజింగ్ డైరెక్టర్ ఎండి హాఫీజ్ లు తెలిపారు.

# ఇంటర్ విద్య భాగు కోసం

**గెస్టు లెక్చరర్లను విధుల్లోకి తీసుకోవాలి**



కల్వకుర్తి న్యూస్ 04 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని 536 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకుల సమస్యల గురించి తెలంగాణ రాష్ట్ర సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారికి గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిల్ సదానందం గౌడు మన సమస్య గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇంటర్ విద్య బలోపేతం కోసం అతిథి ఆధ్యాపకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంలో , రిజల్ట్స్ తెప్పించడంలో , జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు తెప్పించడంలో గెస్ట్ లెక్చరర్స్ కీలక పాత్ర పోషించారరని వారు మాట్లాడుతూ ఇంటర్ బోర్డు కమీషనర్ మరియు ముఖ్యమంత్రితో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా ఖచ్చితంగా చూస్తానని హామీ ఇచ్చారు.

# గోదావరిఖని బస్టాండ్ వద్ద క్రైస్తవ సువార్తికుడిపై అభద్రతా పరిస్థితి క్రైస్తవ



పెద్దపల్లి జిల్లా: మే,4, (వుదయం) ప్రతినిధి: గోదావరిఖని బస్టాండ్ వద్ద సువార్తను ప్రచారం చేస్తూ ఉన్న క్రైస్తవ సువార్తికుడు ప్రసాద్ను కొంతమంది ప్రశ్నించి అసౌకర్యానికి గురి చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో సంఘటనను క్రైస్తవ హక్కుల రక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బెజ్జల ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై స్పందించిన క్రైస్తవ సంఘం సభ్యులు జాన్ బెన్నీ లింగం మరియు బృందం, ప్రసాద్కు సంఘీభావం తెలిపి, ప్రార్థన ద్వారా ఆదరణను వ్యక్తం చేశారు. సంఘటన అనంతరం క్రైస్తవ నేతలు, మతసామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, అన్ని మతాలను గౌరవించే ధోరణిలో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు


# మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయించిన

**ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్**



అలంపూర్ మే 4 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఈడిగోనిపల్లి గ్రామంలో చాలా రోజుల నుంచి మంచి నీళ్లు లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బడేసాబ్ యాదవ్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజలు కష్టాలను తెలుసుకొని వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు నీటి బాధలు తీరుస్తున్నందుకు సంపత్ కుమార్ కు ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే గ్రామ కాంగ్రెస్ నాయకులు మినరల్ వాటర్ ప్లాంట్ ప్రొసిడింగ్ కాపీని అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద వీరన్న, దయ్యం నాగన్న, లింగం సోమన్న, కుర్వ ఉరుకుందు, తిప్పన్న, కృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల యుగంధర్



మే 4 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ జిల్లాలోని పలు సమస్యలపై చర్చించారు దీనికి సానుకూలంగా ఉప ముఖ్యమంత్రి స్పందించినట్లు ఆయన తెలియజేశారు

# ఆంధ్ర నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా

**అక్రమ ఇసుక రావాణ పై ఉక్కు పాదం మోపిన ట్రైనీ ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి**
**ఆరు వాహనాలు సీజ్ 9 మందిపై కేసు నమోదు**





మధిర మే 4 (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణకి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు టిప్పర్లు ఆ వాహనాలకు ఎస్కార్ట్ గా వస్తున్న మరో మూడు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మధిర ఎస్ హెచ్ ఓ ట్రైనీ ఐపీఎస్ కొట్టే రుత్విక్ సాయి తెలిపారు. ఆదివారం టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన అర్ధరాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని నందిగామ మీదగా తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా వస్తున్న మూడు ఇసుక టిప్పర్లు వాటికి ఎస్కార్ట్ గా వస్తున్న ఇట్టిగ, ఎక్స్ యువి, బొలెరా వాహనాలను రాయపట్నం సమీపంలో పట్టుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇసుక మాఫియా పై వీల్ యాప్ ద్వారా వాహనాలను పంపిస్తూ, చెక్ పోస్ట్ లేని ప్రాంతాల మీదగా అక్రమ రవాణా చేస్తున్నారని ఐపీఎస్ తెలిపారు. దీనికి సంబంధించి వాహనాల యజమాని, ఒక కాంట్రాక్టర్ తో, పాటు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



మే 4 (వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం రాష్ట్ర బీసీ అధ్యక్షుడు విజయ మహేంద్ర సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందు తలపెట్టిన బీసీ జనాభా లెక్కల ప్రకారం బీసీలు 64% ఉంటే తప్పుడు లెక్కలతో బీసీ జనాభాలు తక్కువ చూపియాలని ఆయన అన్నారు మరియు బీహార్ ఎలక్షన్లు ఉన్నందుకు కేంద్ర ప్రభుత్వం మళ్లీ బీసీ జనాభా లెక్కింపుకు ముందుకు వస్తుందని మరియు ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం సరైన లెక్కలు చేసి ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎంపిటిసి లకు సర్పంచులకు బీసీ జనాభా ప్రకారం 42 శాతంరిజర్వేషన్లు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి జిల్లా నాయకులు వినోద్ కుమార్ మహేంద్రా సర్పంచ్ నరసింహ యాదవ్ మరికల్ మండల అధ్యక్షులు రాజు యాదవ్ కురువ లింగప్ప వెంకటేష్ నరేష్ శ్రీనివాసులు తోపాటు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మే 4 (వుదయం ప్రతినిధి) దేవరకద్ర మండల కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఆయనకు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు కార్యకర్తలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పేట ఓ బి సి జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య మరికల్ యువజన మండల మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజావాణి యథాతథం...



జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి 5 5 2025 యథాతథ%శీ%గా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు భూభారతి అవగాహన సదస్సుల కారణంగా రద్దు చేయబడిన ప్రజావాణిని తిరిగి ఈ సోమవారం 5 5 2025 నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ప్రజలు తమ అర్జీలను సమర్పించవచ్చని సూచించారు

# పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ హత్యాకాండను ఆపాలి

పాలస్తీనా ప్రజలపై పై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను తీవ్రంగా నిరసిస్తూ, హైదరాబాద్లోని ఉర్దూఘర్లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా అధ్యక్షత వహించారు. సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ, పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాష్టీక దాడులను తీవ్రంగా ఖండించారు. పాలస్తీనా జాతీ హత్యాకాండ జరుగుతుందని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిరసన వెల్లువ వస్తున్నప్పటికీ అంతర్జాతీయ సమాజం యొక్క అభిప్రాయాన్ని కూడా అమెరికా బేకాతర చేస్తూ ఇజ్రాయిల్ దుర్మార్గాలకి అండగా నిలబడుతూ,, తన సామ్రాజ్యవాద నిజస్వరూపాన్ని బయటపెట్టుకుంటున్నదని విమర్శించారు. గాజా భూభాగం మొత్తం తనకు కావాలని, పాలస్తీనా ప్రజలు ఆ ప్రదేశాన్ని ఖాళీ చేసి వెళ్ళాలని ట్రంపు నిసిగ్గుగా ప్రకటించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. పాలస్తీనా ప్రజల మాతృభూమిని లాక్కునే కుట్రలని ప్రజలందరూ ఖండించాలని కోరారు. ఇజ్రాయిల్ చర్యలు మానవ హక్కుల ఉల్లంఘన, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ఆయన అన్నారు. పాలస్తీనా ప్రజల ఆత్మగౌరవం, స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న పోరాటానికి సంఘీభావం తెలిపారు. పిల్లలు, మహిళలు, అమాయక పౌరులపై జరుగుతున్న హింసను వెంటనే ఆపాలని, గాజాలో బాంబు దాడులను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం, సీపీఐ పార్టీలు పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్య పోరాటానికి ఎల్లప్పుడూ మద్దతు ఇస్తాయని, ఈ హింసాత్మక దాడులను అంతర్జాతీయ సమాజం ఖండించాలని సదస్సు ద్వారా పిలుపు ఇస్తున్నామని అన్నారు. ఈ సమస్యపై అంతర్జాతీయ సమాజం తక్షణ చర్యలు తీసుకోవాలని, శాంతి న్యాయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు అఫ్జల్, ఖుద్దూస్ ఘోరీ, ఉస్మాన్ హల్ హాజరి, అన్వర్ ఖాన్, ముజాయిద్ హాష్మీ, మునీర్ పటేల్ తదితరులు పాల్గొని పాలస్తీనా ప్రజలకు మద్దతుగా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని, పాలస్తీనా ప్రజలకు న్యాయం చేయాలని సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

# శ్రీరాముని పాదుకలతో ఆలయ గిరి ప్రదక్షిణ

భద్రాచలం, మే0 (వుదయం ప్రతినిధి): భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శనివారం పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామి వారికి ప్రాకార మండపంలో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం భారీగా కదిలి వచ్చిన శ్రీరామ దీక్ష మాలదారులు పూజల్లో పాల్గొన్నారు.

పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీరామ మాల దీక్షపరులు స్వామివారి పాదుకులతో ఆలయ గిరి ప్రదక్షిణ చేశారు.

# ఉగ్రవాదుల్నే కాదు మద్దతుదారుల అంతు కూడా చూస్తాం



**న్యూఢిల్లీ:** ఉగ్రవాదుల్ని, వారి మద్దతు దారుల అంతు చూస్తామని మరోసారి హెచ్చరించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. మానవాళికి ఉగ్రవాదం అనేది అతి పెద్ద వినాశనకారి అని పేర్కొన్న మోదీ.. ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఉగ్రదాడి తర్వాత మోదీ మాట్లాడుతూ.. పహల్గామ్ పై ఘటనకు బాధ్యులైన వారిని ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రస్తక్తే లేదన్నారు. వారిని మట్టిలో కలిపేస్తామంటూ మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మరోసారి ఉగ్రచర్యలకు సంబంధించి హెచ్చరికలు జారీ చేశారు. శనివారం అంగోలా అధ్యక్షుడు మాన్యుయెల్ గొంకాల్వ్ లౌరెంకోతో కలిసి జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మోదీ.. ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మాన్యుయెల్ గొంకాల్వ్ లౌరెంకో భారత్ కు వచ్చిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది. ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందేనని బలంగా నమ్ముతున్న భారత్.. ఆ మేరకు ఆంక్షలు విధిస్తూ వస్తోంది. పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి ఉక్కిరి బిక్కిరి చేసే యత్నాలను ఇప్పటికే భారత్ ప్రారంభించింది. పాకిస్తాన్ పౌరులు భారత్ ను విడిచి వెళ్లిపోవాలనే ఆదేశాల దగ్గర్నుంచి పలు నిషేధాజ్ఞల్ని భారత్ అమలు చేస్తూ వస్తోంది. సింధూ జలాలను పాక్‌కు వెళ్లకుండా నిలిపివేయడం, భారత్‌లో పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖుల యూట్యూబ్ చానెళ్ల నిలిపివేత, భారత్ జలాల్లోకి పాక్ ఓడలు రాకుండా నిషేధం, పాక్ దిగుమతులపై నిషేధం ఇలా పలు రకాలైన ఆంక్షలతో పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు అసువులు బాసిన నేపథ్యంలో భారత్ తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ కు ఒకవైపు హెచ్చరికలు పంపుతూనే, ఏ క్షణంలో ఏం జరిగిన భారత బలగాలు సిద్ధంగా ఉండాలనే స్వేచ్ఛను కూడా వారికి అప్పగించింది. దాంతో పాకిస్తాన్ ఏమైనా కవ్వింపు చర్యలకు పాల్పడి యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తే అందుకు బదులు తీర్చుకునేందుకు భారత్ సిద్ధంగా ఉంది.

# పాక్‌పై మరిన్ని ఆంక్షలు



**ఢిల్లీ:** పెహల్‌గామ్ ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇస్లామాబాద్‌కు షాకులమీద షాకులిస్తోంది. దాయాది దేశంతో ఉన్న అన్ని సంబంధాలను తెంచుకుంటోంది. ఇప్పటికే పలు ఒప్పందాలను నిలిపివేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా పాక్‌పై పలు కఠిన ఆంక్షలను విధిస్తోంది. తాజాగా పాక్ నుంచి వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీని నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాయు, ఉపరితల మార్గాల్లో వచ్చే మెయిల్స్, పార్శిళ్లపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు పాక్ నుంచి వచ్చే అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించిందిన విషయం తెలిసిందే.

**పాకిస్థాన్ షిప్‌లను నిషేధించిన భారత్**


పాకిస్థాన్ షిప్‌లు భారత జలాలతోపాటు పోర్టుల్లోకి ప్రవేశించడాన్ని భారత్ నిషేధించింది. పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ శనివారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'పాకిస్థాన్ జెండా కలిగిన ఓడలు భారతదేశంలోని ఏ పోర్టులోకి ప్రవేశించడానికి అనుమతించబోం. అలాగే భారతీయ షిప్‌లు పాకిస్థాన్‌లోని ఏ పోర్టును సందర్శించకూడదు' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది. జాతీయ భద్రతా సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 'భారతీయ ఆస్తుల భద్రత, సరుకు రవాణా, అనుసంధాన మౌలిక సదుపాయాల ప్రయోజనాల కోసం, భారత షిప్పింగ్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ చర్య తీసుకున్నాం' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది. అదేవిధంగా తమ షిప్‌లు కూడా పాక్ జలాలు, పోర్టులవైపు వెళ్లొద్దని సూచించింది.

**పాకిస్తాన్ ఓడలపై భారత్ నిషేధం**

పాకిస్తాన్‌కు భారత్ వరుస షాకులిస్తోంది. ఇవాళ పాకిస్తాన్ ఓడలపై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ నోటిఫకేషన్‌లో పాకిస్తాన్ జెండా ఉన్న ఏ ఓడ భారత జలాలలోకి, పోర్టుల్లోకి ప్రవేశించవద్దని ఆదేశించింది. భారత ఓడలేవి పాకిస్తాన్ పోర్టుల్లోకి వెళ్ళొద్దని సూచించింది. భారత్ ఆస్తులను, కార్గో , మౌలిక సదుపాయాలను రక్షించే క్రమంలో ఓడరేవుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించింది. పాకిస్తాన్ విమానాలకు ఇప్పటికే గగనతలం నిషేధం విధించింది భారత్. తాజాగా సముద్ర మార్గాన్ని సైతం బ్యాన్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇలా పాక్ అన్ని మార్గాల్లో నిషేధం విధిస్తూ అష్ట దిగ్బంధనం చేసే ప్రయత్నాల్ని భారత్ కొనసాగిస్తోంది.

# రష్యా విక్టరీ డే వేడుకలు.. రాజ్‌నాథ్ కూడా వెళ్లకపోవచ్చు..

**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొనకపోవచ్చని తెలుస్తోంది. రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌ను పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డే పేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుంది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అందింది. అయితే భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదు. ఆయన రావట్లేదని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వెల్లడించింది. ఆ తర్వాత రాజ్‌నాథ్ వెళ్లారని వార్తలు వచ్చినా, ఇప్పుడు ఆయన పర్యటన కూడా రద్దయినట్లు తెలుస్తోంది. కాగా, ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.





## వ్యాక్సిన్ తీసుకున్నా.. ఏడేళ్ల చిన్నారికి రేబిస్ వ్యాధి

తిరువనంతపురం: కేరళలో ఏడేళ్ల బాలికకు రేబిస్ వ్యాధి సోకింది. ఆ అమ్మాయిని తిరువనంతపురంలోని శ్రీ అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రిలోచేర్పించారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ఆమెకు రేబిస్ సోకినట్లు గుర్తించారు. వ్యాక్సిన్ చివరి డోసు తీసుకోవడానికి ముందు వ్యాధి నిర్ధారణ జరిగింది. నెల రోజుల క్రితం ఆ అమ్మాయిని ఇంటి ముందు ఓ కుక్క కరిచింది. ఆ సమయంలో ఆమె పేరెంట్స్ వెంటనే హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఆ తర్వాత తాలూక ఆస్పత్రికి తీసుకుపోయారు. గాయాలన్నీశుభ్రం చేసి ఆ పాపకువ్యాక్సిన్ ఇచ్చారు. జ్వరం వస్తున్నట్లు ఆ అమ్మాయి ఓ వారం క్రితం ఫిర్యాదు చేసింది. అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రికి ఆ చిన్నారిని తరలించారు. కొన్ని రోజుల క్రితం ఆరేళ్ల చిన్నారి కూడా రేబిస్ వ్యాధితో మలప్పురంలో చనిపోయింది. కుక్కలు దాడి చేసినప్పుడు ఒకవేళ వాటి దంతాలు రక్తనాళాలకు దిగితే అప్పుడు రేబిస్ ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉంటుందని అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రి డాక్టర్ బిందు తెలిపారు.

## పహల్గాం ఉగ్రదాడి.. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో అనుమానితులు?



**కొలంబో:** పహల్గాంలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులు కొలంబో చేరుకున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. కొలంబో ఎయిర్‌పోర్టులో భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో ఎయిర్ పోర్ట్ సిబ్బంది, స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు. భారత్ నిఘా వర్గాల సమాచారంతో సోదాలు చేపట్టారు. శ్రీలంక ఎయిర్‌లైన్స్ చెందిన యూఎల్ 122 విమానంలో చేపట్టిన విస్తృత తనిఖీల్లో ఆరుగురు అనుమానితులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. పహల్గాం దాడితో సంబంధాలు న్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నాయి. కాగా, పహల్గాం ఉగ్రదాడిపై ఎన్‌ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇప్పటివరకు 3వేల మందికి పైగా ఎన్‌ఐఏ విచారించింది. ఇప్పటికే 90 మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లపై కేసులు నమోదుచేసింది. 100కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. రేపు(ఆదివారం) కేంద్ర హోంశాఖకు నివేదిక ఇవ్వనుంది. ఈ కేసులో భాగంగా 2023లో రాజౌరీలో జరిగిన ఉగ్రదాడి కేసులో అరెస్టయిన ఇద్దరు వ్యక్తుల్ని ప్రశ్నించింది. ప్రస్తుతం జమ్ములోని కోట్ భల్వాల్ జైల్లో ఉన్న లష్కరే తోయిబా ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ నిస్సార్ అహ్మద్, ముస్తాక్ హుస్సేన్‌ను విచారించింది. పహల్గాం ఉగ్రదాడిలో వీరికి సంబంధాలు ఉన్నాయా? అనే అనుమానంతోనే వారిని ఎన్‌ఐఏ అధికారులు విచారించినట్లు సమాచారం. పహల్గాం దాడి ఘటనపై ఎన్‌ఐఏ దర్యాప్తులోపలు సంచలన విషయాలు వెలుగులో వస్తున్నాయి. ఈ దాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా, పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొంది. లష్కరే తోయిబా ఉగ్రవాదులే ఈ దాడికి పాల్పడినట్లు తేల్చింది. ఈ దాడికి పాకిస్థాన్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలోనే ప్లాన్ చేసినట్లు ఎన్‌ఐఏ వెల్లడించింది.

## బీ కేర్‌ఫుల్..



దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు రాజస్థాన్ మొదలు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్ మీదుగా గంగాపరివాహక పశ్చిమబెంగాల్ వరకు పిడుగుల వాన పడే ప్రమాదం ఉందని ఐఎండీ పేర్కొంది. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా అసోం, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని..



తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది. ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శరవేగంగా బుల్లెట్ రైలు స్టేషన్ పనులు



**ముంబై :** ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) వద్ద బుల్లెట్ రైలు స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. శనివారం బికెసి వద్ద నిర్మాణంలో ఉన్న భూగర్భ స్టేషన్‌ను వైష్ణవ్ సందర్శించి, క్షేత్రస్థాయి పనుల పురోగతిని సమీక్షించారు. 500 కి.మీ.లకు పైగా పొడవైన ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అమలు చేస్తున్న నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సిఎల్) అధికారులు, సెంట్రల్ రైల్వే అలాగే వెస్టన్ రైల్వే ప్రతినిధులతో కలిసి పనుల పురోగతిని వైష్ణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బికెసిలోని బుల్లెట్ రైలు ప్రారంభ స్టేషన్‌లో పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. బి3 బేస్‌మెంట్ స్థాయి, స్టేషన్ గోడల బలోపేతం పూర్తయిందని చెప్పారు. అదే సమయంలో సొరంగం పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. సొరంగం భాగం దాటి, భూసేకరణ తర్వాత మహారాష్ట్ర విభాగంలో కొనసాగుతున్న అన్ని పనులు అధిక వేగంతో కొనసాగుతున్నట్లు తెలిపారు.


**బహుళ అంతస్తులుగా బీకేసీ స్టేషన్**

బీకేసీలో ప్రపంచ స్థాయి స్టేషన్‌ను బహుళ అంతస్తుల్లో నిర్మించడానికి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. కార్యాచరణ ప్రాంతాలు బి1 నుండి బి3 స్థాయిల్లో ఉంటాయని, బి3 రైలు పార్కింగ్ ప్రాంతంగా, బి2 కార్యాచరణ విధుల నిర్వహణ, గ్రౌండ్ లెవల్‌తో కూడిన బి1 ప్రయాణీకులకు సేవలు అందిస్తుందన్నారు. బికెసి బుల్లెట్ రైలు స్టేషన్‌లో తవ్వకం పనుల్లో దాదాపు 76 శాతం పూర్తయినట్లు ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సిఎల్ అధికారులు తెలిపారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.1.08 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. వాటా ఒప్పందం ప్రకారం, భారత ప్రభుత్వం రూ.10 వేల కోట్లు, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలు ఒక్కొక్కటి రూ.5 వేల కోట్లు విరాళంగా ఇస్తాయి. మిగిలిన నిధులు జపాన్ నుండి 0.1 శాతం వడ్డీకి రుణం ద్వారా అందించబడుతుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గత వారం ఈ ప్రతిష్టాత్మక బుల్లెట్ రైలు ప్రాజెక్టు 2028 నాటికి పనిచేయడం ప్రారంభిస్తుందని చెప్పారు.

# చక్కని ఆరోగ్యం

## స్మైల్ లైన్స్ ను తగ్గించే 8 హోమ్ రెమెడీస్

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): స్మైల్ రింకిల్స్ లేదా లాఫ్టర్ రింకిల్స్ అనేవి ఏజింగ్ కి సంబంధించినవి కావు. ఒక వ్యక్తి తరచూ నవ్వడం వలన ఈ లైన్స్ ఏర్పడతాయి. ఆశ్చర్యపోతున్నారా? అవును, మీరు చదివింది నిజమే! కొన్నిసార్లు, నవ్వడం, చిరునవ్వు వాటివలన నోటి చుట్టూ ఫైన్ లైన్స్ ఏర్పడతాయి. ఇవి, మిమ్మల్ని ఓల్డ్ గా కనిపించేలా చేస్తాయి. అయితే, వీటికి రెమెడీస్ ఉన్నాయి.వివిధ కాస్మెటిక్ సర్జరీలు మరియు కెమికల్ ట్రీట్మెంట్స్ వలన ముడతలు వేగవంతంగా తగ్గిపోతాయి. అయితే, వాటితో సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. కాబట్టి, బెస్ట్ న్యాచురల్ హోమ్ రెమెడీస్ తో ఇంటివద్దే మీరు సులభంగా ఈ ఫైన్ లైన్స్ ను తగ్గించుకోవచ్చు.న్యాచురల్ ఇంగ్రిడియెంట్స్ తో అలాగే కొన్ని రెమెడీస్ తో స్మైల్ రింకిల్స్ ను తగ్గించుకోవచ్చు. కాబట్టి, ఇక్కడ వివరించబడిన బెస్ట్ న్యాచురల్ రెమెడీస్ ను చూసి రింకిల్స్ ను తగ్గించుకోండి మరి.నీళ్లను త్రాగండి:తగిన మోతాదులో నీటిని తీసుకోవడం చేత చర్మం ఎప్పుడు మాయిశ్చరైజ్ గా అలాగే హైడ్రేటెడ్ గా ఉంటుంది. డ్రై స్కిన్ సమస్య దరిచేరదు. డ్రై స్కిన్ సమస్య అనేది డీ హైడ్రేషన్ వలన ఏర్పడుతుంది. రింకిల్స్ కూడా ఏర్పడతాయి. కాబట్టి, స్మైల్ రింకిల్స్ నుంచి చర్మాన్ని సంరక్షించేందుకు సరైన కేర్ ను మంచినీళ్లను తీసుకోవడం ద్వారా అందించవచ్చు. ప్రతిరోజూ తగినంత నీటిని తీసుకుంటే ముడతల సమస్య దరిచేరదు.నిమ్మరసం:నోటి చుట్టూ ఉన్న చర్మాన్ని టైటన్ చేసే లక్షణం నిమ్మరసంలో కలదు. అలాగే, ఇందులో లభించే విటమిన్ సి ఫ్రీ రాడికల్స్ ని అరికడుతుంది. నోటి చుట్టూ ముడతలపై నిమ్మరసాన్ని అప్లై చేస్తే స్మైల్ రింకిల్స్ మటుమాయమవుతాయి. స్మైల్ రింకిల్స్ ని ట్రీట్ చేసేందుకు ఎగ్ వైట్స్ ఉపయోగకరంగా ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్



తేనెను ఇందులో కలిపి ఈ మిశ్రమాన్ని రింకిల్స్ పై అప్లై చేయండి. ఈ మిశ్రమాన్ని నోటి చుట్టూ ఉన్న రింకిల్స్ పై అప్లై చేసి పదిహేను నుంచి ఇరవై నిమిషాల వరకు అలాగే ఉంచండి. ఇరవై నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో ఈ మిశ్రమాన్ని వాష్ చేయండి. ఈ రెమెడీని వారానికి రెండు సార్లు ప్రయత్నిస్తే మెరుగైన ఫలితాన్ని పొందవచ్చు.అలోవెరా:అలోవెరాలో విటమిన్ సి మరియు ఈ పుష్కలంగా లభిస్తాయి. ఇవి చర్మాన్ని బిగుతుగా ఉంచి చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతాయి. చర్మాన్ని నరిష్ చేసి స్కిన్ ను రిపేయిర్ చేస్తుంది. ఆ విధంగా నోటి చుట్టూ ఉన్న ముడతలు తగ్గుముఖం పడతాయి. అలోవెరా లీఫ్ నుంచి జెల్ ను సేకరించి ఈ జెల్ ను ముడతలపై అప్లై చేయండి. అయిదు నిమిషాల తరువాత సాధారణ నీటితో చర్మాన్ని వాష్ చేసుకోండి.పసుపు:పసుపులో యాంటీ ఏజింగ్ ప్రాపర్టీస్ కలవు. ఇవి ముడతలను తగ్గించి అలాగే ఫైన్ లైన్స్ ను తగ్గించేందుకు తోడ్పడతాయి. ఒక టేబుల్ స్పూన్ టర్మరిక్ పౌడర్ ను ఒక బౌల్ లోకి తీసుకోండి. ఇందులో ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెను జోడించి ఈ రెండిటినీ బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని నోటిచుట్టూ ఉన్న ముడతలపై అప్లై చేసి పదిహేను నిమిషాల పాటు అలాగే ఉంచండి. ఆ తరువాత నార్మల్ వాటర్ తో చర్మాన్ని శుభ్రపరుచుకోండి.బొప్పాయి:ముడతలని అలాగే నోటి చుట్టూ ఉన్న ఫైన్ లైన్స్ ని తగ్గించే లక్షణం బొప్పాయిలో కలదు. బొప్పాయి రెమెడీ ఫైన్ లైన్స్ ను తగ్గించేందుకు వేగవంతంగా పనిచేస్తుంది. ఒక బొప్పాయిని చిన్న చిన్న ముక్కలుగా తరుగుకుని దానిని మ్యాష్ చేసి బొప్పాయి గుజ్జును తయారుచేసుకోండి. ఈ గుజ్జును ముడతలపై అప్లై చేసి పదిహేను నిమిషాలపాటు వెయిట్ చేయండి. పదిహేను నిమిషాల తరువాత ప్లెయిన్ వాటర్ తో రిన్స్ చేసి తడిని ఆరబెట్టండి.గ్రీన్ టీ:గ్రీన్ టీ లో యాంటీ ఏజింగ్ ప్రాపర్టీలు కలవు. ఇవి చర్మంపై ముడతలను తగ్గిస్తాయి. ఇందులో లభించే యాంటీ ఆక్సిడెంట్స్ నోటి చుట్టూ ఉన్న చర్మాన్ని టైట్ చేసేందుకు తోడ్పడతాయి. కొంత గ్రీన్ టీ ను చేసుకుని రెఫ్రిజిరేట్ చేయండి. ముఖంపైన ముడతలపై అప్లై చేయండి. ఇది లాఫ్ రింకిల్స్ ను తగ్గించేందుకు తోడ్పడుతుంది.

## మృధువైన ఆరోగ్యకర జుట్టుకై సూచించబడిన నూనెలు ఇవే



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): నిజానికి స్మూత్ మరియు సిల్కీ గా ఉన్న జుట్టుకు ఏ అదనపు హంగులు లేకపోయినా చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. నిజానికి ఒక ఆరోగ్యకరమైన జుట్టుకు సంకేతం ఇది. చూపరుల దృష్టిని కూడా మరల్చుకోలేని అందం మీ సొంతమవుతుంది . మరో వైపు అధికంగా చిక్కు పడుతున్న జుట్టు అనారోగ్యకరమైన జుట్టుకు సంకేతంగా ఉంటుంది .కృత్రిమ అలంకరణ పద్ధతులు, పోషకాలు లేని ఆహారం, కాలుష్య కోరల జీవనం ఇలాంటివి అనేకం జుట్టు మీద ప్రభావం చూపిస్తుంది అన్నది కాదనలేని సత్యం. ఇలా చిక్కుకు గురైన జుట్టుతో జీవనం చాలా అసౌకర్యంగా ఉంటుంది . కానీ దీన్ని నివారించడం ఎంత కష్టమైన చర్య అవుతుందో, రాకుండా చూడడం అంత సులభంగా ఉంటుంది.అదృష్టవశాత్తు ఇలాంటి అనారోగ్యకరమైన జుట్టుని ఆరోగ్యంగా చేయడానికి అనేకరకాల సులువైన పద్దతులు అందుబాటులో ఉన్నాయి. కొన్ని ప్రత్యేకించబడిన నూనెల ద్వారా ఈ సమస్యలను అధిగమించవచ్చు. ఇవి మాయిశ్చరైజింగ్ లక్షణాలను కలిగి ఉండి చిక్కుతో కూడుకున్న జుట్టును నెమ్మదిగా సిల్కీగా మరియు ఆరోగ్యంగా చేయడంలో భాద్యతను తీసుకుంటాయి.మృధువైన ఆరోగ్యకర జుట్టుకై సూచించబడిన నూనెలు ఇవే ఆర్గాన్ నూనె:ఇది ఒక లీవ్ – ఇన్ కండిషనర్ గా కూడా పని చేస్తుంది. తద్వారా జుట్టును సున్నితంగా ఆరోగ్యకరంగా మార్చగలదు. కొద్దిగా తడిగా ఉన్న జుట్టుపై ఈ నూనెని అప్లై చేసి, ఒకరోజు ఉంచి స్నానం చేయాలి. ఈ పద్ధతి వారంలో రెండు సార్లు చేయడం ద్వారా మంచి ఫలితాలను చూడవచ్చు.కొబ్బరి నూనె:కొబ్బరి నూనెలో అధికమైన కొవ్వు పదార్ధాలు ఉండడం మూలంగా జుట్టుకు మంచి పోషకాలను అందించగలదు. కావున రోజులో 40–50 సెకండ్లు మర్ధనలాగా జుట్టుకు దట్టించి ఒక రాత్రి అలాగే ఉంచి ఉదయం లేచాక స్నానం చేయాలి. ఇలా వారంలో 2–3 సార్లు చేయడం మూలంగా మంచి ఫలితాలను పొందవచ్చు.అవకాడో నూనె:ఇందులో అనేకరకాల అనామ్ల జనకాలు ఉన్న కారణంగా మంచి పోషకాలను జుట్టుకు అందివ్వగలదు. ఒక స్పూన్ ఆలివ్ ఆయిల్ లో, కొన్ని చుక్కల అవకాడో నూనెని కలిపి మర్ధన చేసి రాత్రంతా ఉంచి, ఉదయం లేచి స్నానం చేయాలి. వారంలో 2–3 సార్లు చేయడం మూలంగా మంచి ఫలితాలను పొందవచ్చు. జూజూబా నూనె:చాలమందికి తెలియని నూనె ఇది. కానీ జుట్టును స్మూత్ గా ఉంచుటలో అద్భుత ఫలితాలను ఇస్తుంది. మీ కండిషనర్ తో జూజూబా నూనె కొన్ని చుక్కలను కలపడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు. కానీ వారంలో రెండు సార్లు కనీసం చేయడం వలన జుట్టుకి మంచి పోషణను ఇవ్వగలదు.బాదం నూనె:కాస్త ఖరీదు ఎక్కువైనా, జుట్టుకి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. జుట్టుకు సరైన పోషణ ఇవ్వడంతో పాటు సిల్కీగా ఉండునట్లు చూడడంలో ఎంతో సహాయం చేస్తుంది .ఈ బాదం నూనెతో 2–3 గంటల మర్ధనం చేసి, స్నానంచేయడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు. వారంలో కనీసం రెండు సార్లు చేయడం సూచించబడినది. రోస్మెరీ నూనె:మంచి మాయిశ్చరైజింగ్ లక్షణాలు కలిగిన ఈ నూనె, జుట్టును స్మూత్ గా సిల్కీ గా చేసే మరొక ముఖ్యమైన నూనెగా చెప్పబడింది. ఒక స్పూన్ కొబ్బరినూనెలో 4–5 చుక్కల రోస్మెరీ నూనె కలిపి మర్ధన చేసి 40 నిమిషాల తర్వాత స్నానం చేయనీడి. తద్వారా మీ జుట్టు సున్నితంగా మృధువుగా తయారవుతుంది.ఆలివ్ నూనె:ఆలివ్ నూనెలో కూడా అనేక పోషకాలతో కూడిన మాయిశ్చరైజింగ్ లక్షణాలు ఉన్నాయి. కావున ఆలివ్ ఆయిల్ కూడా ప్రయత్నించవచ్చు. ఆలివ్ ఆయిల్ వంటల్లో కూడా వినియోగిస్తారు .2–3 స్పూన్స్ ఆలివ్ నూనె తో జుట్టు అన్నిభాగాలకు విస్తరించునట్లుగా మర్ధన చేయాలి, 3–4 గంటల తర్వాత స్నానం చేయడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు. వారంలో రెండు సార్లు చెయ్యడం ద్వారా మీ జుట్టుని ఆరోగ్యకరంగా మలచుకోవచ్చు.విటమిన్ – వ నూనె :జుట్టుకు పోషణనిచ్చే నూనెలలో విటమిన్ – వ నూనె చాలా ముఖ్యమైనది. విటమిన్ – వ జుట్టు ఎదుగుదలకు ఆరోగ్యానికి సూచించబడినది. 2 స్పూన్స్ విటమిన్ – వ తో మసాజ్ చేసి రాత్రంతా ఉంచి ఉదయం లేచి స్నానం చేయడం ద్వారా అధ్భుతమైన ఫలితాలను పొందవచ్చు. వారంలో రెండు మూడు సార్లు చేయడం మంచిది.

## మిల్క్ షేక్‌లతో 'గుండె జబ్బులు' వచ్చే అవకాశం.!

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మిల్క్ షేక్ తింటున్నారా.. అయితే కాస్త జాగ్రత్త.! మిల్క్ షేక్ తో గుండె జబ్బుల బారిన పడే అవకాశం ఉందని తాజా అధ్యయనం హెచ్చరించింది. వీటితో అధిక రక్తపోటు ముప్పు పెరుగుతున్నట్టు వెల్లడించింది. పాల ఉత్పత్తులతో రూపొందిన ఈ తరహా ఆహారంతో రక్తంలో కొవ్వు, కొలెస్ట్రాల్ స్థాయిలు విపరీతంగా పెరుగుతాయని గుర్తించారు మెడికల్ కాలేజ్ ఆఫ్ జార్జియాకు చెందిన డాక్టర్ నీల్ వీన్‌ట్రాబ్ వివరించారు. ఆహారంలో కొవ్వు శాతం 20 నుంచి 35 శాతం మించకుండా చూసుకోవాలని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సూచించింది.



## రోజుకు మూడు సార్లు కాఫీ తాగుతున్నారా?

లండన్: మీరు రోజుకు ఎన్నిసార్లు కాఫీ తాగుతున్నారు? రోజుకు మూడు కప్పుల కాఫీ తీసుకుంటే గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిదట. కాఫీ తాగడం వల్ల గుండెలోని ధమనులు శుభ్రపడి గుండె జబ్బులు రాకుండా నివారిస్తుందని ఓ కొత్త పరిశోధనలో తేలింది. యూనివర్శిటీ ఆఫ్ సౌపౌలో శాస్త్రవేత్తలు చేసిన తాజా పరిశోధనలో వెల్లడైంది. రోజుకు ఎక్కువసార్లు కాఫీ తాగే వారి గుండెలోని ధమనుల్లో కాల్షియం కారక నిల్వలు తక్కువ మోతాదులో పేరుకపోయినట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. మూడు కంటే ఎక్కువ సార్లు కాఫీ తాగిన వారిలో మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని గుర్తించినప్పటికీ, అధిక మోతాదుకు మించి మాత్రం కాఫీని తీసుకోవద్దని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. అతిగా కాఫీని సేవించడం వల్ల లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే, రోజుకు ఎన్ని కప్పుల కాఫీ తాగాలనే పరిమితిపై తాము పరీక్షించలేదని అధ్యయన రచయిత ఆండ్రియా మిరండా స్పష్టం చేశారు. ఈ పరిశోధనలో 4,400 మందికిపైగా పాల్గొనగా వారిలో ఆహారపు (డైటింగ్) సమాచారం, కొరోనరీ ఆర్టరీ కాల్షియం రీడింగ్స్‌ను తీసుకోని పరిశీలించారు. ఈ అధ్యయనానికి సంబంధించిన ఆర్టికల్.. జనరల్ ఆఫ్ ది అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌లో ప్రచురితమైంది. కాగా, ప్రతిరోజు కాఫీ ఎక్కువ సార్లు తాగడం వల్ల కలిగే కచ్చితమైన ప్రయోజనాలు ఏమిటో పరిశోధనలో శాస్త్రవేత్తలు స్పష్టతనివ్వలేదు. గత పరిశోధనలో మాత్రం సమర్ధవంతంగా యాంటిఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటిఫైబ్రోటిక్, కేన్సర్ నిరోధకంగా పనిచేస్తుందని గుర్తించారు. ఇదిలా ఉండగా, కాఫీ తాగేవారిలో కూడా 36 శాతం వరకు నరాల బలహీనత వ్యాధి వృద్ధిచెందడానికి తక్కువ అవకాశం ఉందని, అలాగే 27శాతం వరకు అల్జీమర్స్ ముప్పు తక్కువగా ఉన్నట్టు శాస్త్రవేత్తలు హెచ్చరించారు.



## మీ దైనందిన ఆహారంలో పెరుగును చేర్చడం వలన కలిగే ప్రయోజనాలు

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): చాలా కాలంగా పెరుగును భారతీయులు తమ ఆహారంలో భాగంగా చేసుకోవడానికి దాని వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలే కారణం. ప్రతిరోజూ లేదా తరచుగా మనం పెరుగును అన్నంతో కలిపి తినడం వలన మీ జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేయటమే కాక మీ సంపూర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది.పెరుగన్నం దక్షిణ భారతదేశంలో పుట్టినప్పటికి అది కేవలం దక్షిణ భారతదేశానికి మాత్రమే పరిమితమవ్వలేదు. ఉత్తర భారతంలో కూడా ఇది చాలా ప్రఖ్యాతిగాంచింది, ముఖ్యంగా వేసవిలో. కడుపులో గడబిడగా ఉన్నవారు సాధారణంగా పెరుగన్నం తింటారు.ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు పెరుగన్నం: పెరుగన్నం మన వంటింట్లో సులువుగా తయారు చేయవచ్చు. దీనివలన పలు ప్రయోజనాలు ఉన్నాయి. 1. కడుపుబ్బరంను నివారిస్తుంది కనుక అజీర్తి, కడుపులో మంట మొదలైన సమస్యలు ఉన్నప్పుడు పెరుగన్నం తినడమే ఉత్తమమైన గృహవైద్యం. పెరుగన్నం జీర్ణకారిగా పేరుగాంచింది. 2. పెరుగన్నాన్ని చల్లగానే తినడం ఉత్తమం. ఇది దేహాన్ని చల్లబరచి సరైన శరీర అంతర్గత ఉష్ణోగ్రతను ఉండేటట్లు చేస్తుంది. కనుక జ్వరాలు ఉన్నప్పుడు కూడా దీనిని నిరభ్యంతరంగా తినవచ్చు. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు పెరుగన్నం తింటే శరీరాన్ని త్వరగా వేడెక్కనివ్వదు. 3. పెరుగులో యాంటీఆక్సిడెంట్లు, ప్రోబయోటిక్స్ మరియు మంచి కొవ్వులు ఉంటాయి. కనుక పెరుగు తినడం వలన ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. ఇది మెదడుకు బాధలు, నొప్పులను తగ్గించడంలో తోడ్పడుతుంది. 4. బరువు కోల్పోవాలనుకునేవారు కనీసం రోజులో ఒక్కపూటైనా పెరుగన్నం తినాలనుకుంటారు. ఒక గిన్నెడు పెరుగన్నం తింటే కడుపు నిండిన భావన కలిగి అధిక కెలోరీలు ఉండే చిరుతిళ్ళను తినరు. ఫ్రైడ్ రైస్ తో పోలిస్తే పెరుగన్నంలో చాలా తక్కువ కెలోరీలు ఉంటాయి. 5. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక అనారోగ్యంతో బాధపడుతున్నపుడు పెరుగన్నం తినడం వలన శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. అనారోగ్య సమయంలో శరీరానికి అవసరమైన శక్తిని పంపిణీ చేస్తుంది. ఇవే కాకుండా పెరుగన్నం తినడం మంచిదని చెప్పడానికి అనేక ఇతర కారణాలు ఉన్నాయి. ఇది పసి పిల్లలు కూడా తినవచ్చు. దీనిలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు అధికంగా ఉండటంతో శరీరానికి అవసరమైన పోషణ లభిస్తుంది. కారంగా ఉండే ఆహార పదార్థాలు తిన్న తరువాత పెరుగన్నం తింటే కడుపు మండటం, చికాకు నుండి ఉపశమనం లభిస్తుంది. కనుక ఏవైనా వేపుళ్ళు లేదా కారంతో కూడిన వంటలు తిన్నాక పెరుగన్నం తినడం మంచిది. పెరుగు చర్మాన్ని కూడా కాంతివంతంగా మారుస్తుందని పేరు పొందింది. కనుక దీన్ని ఫేస్ ప్యాకులలో కూడా ఉపయోగించవచ్చు. పెరుగన్నాన్ని తయారు చేయడం చాలా సులభం. ఒక గిన్నెలో అన్నాన్ని, పెరుగుని కలిపండి. ఒక కళాయిలో కొద్దిగా నూనె వేసి వేడి చేసి అందులో జీలకర్ర, మినప్పప్పు మరియు కరివేపాకు వేసి చిటపటలాడనివ్వండి. దీనిని అన్నం పెరుగుల మిశ్రమంలో బాగా కలపండి. దీనిని వెంటనే తినేయవచ్చు. దీనిని ఎంతో సులువుగా చేసుకోగలిగినందున, మీరు ఒంటరిగా జ్వరంతో బాధపడుతున్నా కూడా దీనిని చేసుకోవచ్చు. దీనిని క్షణాల్లో తయారు చేయవచ్చు కనుక, మీరు అలసిపోతారు. పెరుగన్నంలోపచ్చిమిర్చి, ఆవాలు,



ఎండు ద్రాక్ష మరియు జీడిపప్పు కూడా వేస్తే రుచి ఇంకా రుచి పెరుగుతుంది. దానిమ్మ గింజలు,క్యారెట్, ద్రాక్ష పండ్లు మరియు తురిమిన పచ్చి మామిడి పండ్ల ముక్కలు కూడా పెరుగన్నానికి కలిపితే పోషక విలువలు పెరుగుతాయి.డయేరియాతో బాధపడుతున్న వారు పెరుగన్నం తినడం శ్రేయస్కరం. కొన్ని మెంతులతో కలిపి తింటే కడుపునొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.మెనోపాస్ సమీపిస్తున్న స్త్రీలను కూడా పెరుగన్నం తినమని వైద్యులు సూచిస్తారు. దీని వలన శరీరానికి కాల్షియం సరఫరా పెరుగుతుంది.పాలతో పోలిస్తే పెరుగు మంచి ఎంపిక. అదికూడా పెరుగన్నం రూపంలో అయితే ఇంకా మంచిది. పాలు తాగితే కడుపు భారంగా అనిపించవచ్చు కానీ పెరుగన్నం తినప్పుడు అలా అనిపించదు. అధ్యయనాల ప్రకారం పెరుగులో ఉండే ప్రోటీన్ పాలలో ఉండే ప్రోటీన్ తో పోలిస్తే త్వరగా అరుగుతుంది. పొటాషియం ఉండటం వల్ల పెరుగు రక్తపోటును నియంత్రిస్తుంది. జాండీస్ నివారణకు పెరుగును తేనెతో కలిపి తీసుకుంటారు. పెరుగు శరీరానికి చల్లదనం చేకూర్చే పోషకాహారం కనుక ప్రతి ఒక్కరు తమ డైట్ ప్లాన్ లో చేర్చుకోవాలి. పెరుగును అన్నంతో పాటుగా తింటే రుచితో పాటు ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

## ప్రతి రోజూ ఉదయం మేకప్ లేకుండా సహజ సౌందర్యంతో మెరవడానికి చిట్కాలు

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): ప్రతి రోజూ ఉదయం మేకప్ లేకుండా సహజ సౌందర్యంతో మెరవడానికి చిట్కాలుకొంతమందికి పగటిపూట మేకప్ ధరించడం ఇష్టం ఉండదు,మరికొందరికి సమయం ఉండదు. మన దైనందిన జీవితంలో చాలా సార్లు మనకు మేకప్ పై దృష్టి సారించడానికి తగిన వీలు చిక్కదు. కానీ మనం గుమ్మం దాటేటప్పుడు ఇతరులకు చూడముచ్చటగా ఉండే వేషధారణ ఎంతైనా ఆవశ్యకం. కాదంటారా?ప్రతి ఒక్కరు వివిధ మేకప్ చిట్కాలతో ప్రయోగాలు చేసి తమ అందాన్ని మెరుగులు దిద్దుకోవడానికి ఇష్టపడతారు. రకరకాల వన్నెలున్న లిప్ స్టిక్లు,మస్కారాలు,ఐ షాడోలు వాడి చూడాలనే కుతూహలం అందరిలో ఉంటుంది.ప్రతి సందర్భంలోను అందంగా కనిపించడానికి మేకప్ ధరించాల్సిన అవసరం లేదు. అవును, మీరు చదివింది నిజమే! ఎటువంటి మేకప్ లేకుండా సహజమైన అందంతోనే ఆకట్టుకోవచ్చు.ఇక్కడ మీరు చూడబోయే చిట్కాలు పొద్దుటి పూట మేకప్ ధరించడానికి తగిన సమయం లేనప్పుడు చాలా ఉపయోగపడతాయి. వీటిని అనుసరిస్తే మేకప్ లేకుండా కూడా మీరు అందాలు విరాజిమ్మవచ్చు. 1. టూత్ బ్రష్ తో మీ పెదవులపై ఉన్న మృత కణాలను తొలగించవచ్చు:పొద్దుట మీరు బ్రష్ చేసుకున్న తరువాత అదే బ్రష్ తో మీ పెదవులపై సున్నితంగా మర్దన చేయండి. ఇలా చేయడం వలన, మీ పెదవులపై పేరుకున్న మృత కణాలు తొలగిపోయి మెరుపు సంతరించుకుంటాయి. మృదువుగా మర్దన చేయాలని మరువకండి. 2. సున్నితమైన స్క్రబ్ ను ఉపయోగించి మీ ముఖంపైఉన్న మృత కణాలను తొలగించవచ్చు:మీ చర్మం సహజంగా, తాజాగా మరియు స్వచ్ఛంగా కనిపించడానికి ఈ పద్ధతి తోడ్పడుతుంది. దీనివలన మీ ముఖచర్మం పై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. మృదువైన స్క్రబ్ తో మీ ముఖాన్ని సున్నితంగా మర్దన చేయండి. మర్దన చేయడానికి మసాజర్ లేదా బ్రష్ ను వాడవచ్చు. 3. మీ చర్మం కాంతివంతంగా కనపడేటట్టు చేయండి:ఇది చాలా ముఖ్యమైన విషయం. చర్మాన్ని మృదువుగా తడుతూ ముఖంపై రాసుకోవాలి. చెక్కిళ్ళను లాగుతూ రాసుకోండి. ఇలా చేస్తే మీ చర్మాన్ని రక్త ప్రసరణ మెరుగై తాజాగా మరియు కాంతివంతంగా కనిపిస్తుంది.

4. మాయిశ్చరైజర్ రాసుకోండి:మేకప్ వేసుకున్నా, వేసుకోకున్నా మాయిశ్చరైజ్ చేసుకోవడం తప్పనిసరి! సాధారణమైన మాయిశ్చరైజర్ రాసుకుని, అది చర్మంలోకి పూర్తిగా ఇంకేటట్టు మృదువుగా ఒత్తాలి. మీ పెదవుల మాయిశ్చరైజింగ్ కై లిప్ బామ్ వాడండి. 5. మీ కనుబొమ్మలను పాలిష్ చేసుకోండి:మీరు మేకప్ ధరించనట్లైతే, ఇలా తప్పక చేయాలి. బయట అడుగు పెట్టేముందు మీ కనుబొమ్మలను తీర్చిదిద్దడం మరువకండి. తయారు అయిన తరువాత మీ కనుబొమ్మలను పైవైపుగా బ్రష్ చేసుకుంటే పాలిష్ చేసినట్లుగా కనిపిస్తాయి.

# సినిమా



## 'హిట్ 3'తో రెండు రికార్డులు బ్రేక్ చేసిన నాని

హీరో నాని నుంచి లేటెస్ట్ గా 'హిట్ 3' సినిమా వచ్చింది. మే 01న రిలీజైన ఈ చిత్రానిక రెండు రోజుల్లోనే రూ.62 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు వచ్చాయి. మూవీపై కొందరికి నచ్చనప్పటికీ.. ఓవరాల్ గా మాత్రం థియేటర్లకు జనాలు వెళు_న్నారు. ఈ క్రమంలోనే నాని రెండు సరికొత్త రికార్డ్స్ సృష్టించాడు. గత కొన్నాళ్ల నుంచి తన ప్రతి సినిమాతో ఆకట్టుకుంటున్న నాని.. ఓవర్సీస్ అంటే విదేశాల్లోనూ తెలుగు ప్రేక్షకుల్ని ఫుల్ గా ఎంటర్ టైన్ చేస్తున్నాడు. హిట్ 3తో వరసగా 11వ సారి మిలియన్ మార్క్ వసూళ్లు సాధించాడు. ఈ క్రమంలోనే మహేశ్ బాబు సరసన చేరాడు. ఇంతకు ముందు మహేశ్ ఈ ఘనత సాధించాడు. మరోవైపు 5 కంటే ఎక్కువగా 1.5 మిలియన్ డాలర్ వసూళ్లు సాధించిన హీరోగానూ నాని నిలిచాడు. ఈ లిస్టులో ఇంతకు ముందు మహేశ్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఉన్నారు. ఇప్పుడు నాని కూడా వాళ్లతో చేరిపోయాడు. నాని అందరూ మీడియం రేంజ్ హీరో అంటున్నారు గానీ ఓవర్సీస్ లో వసూళ్లు చూస్తుంటే స్టార్ హీరోలకు ఏ మాత్రం తగ్గట్లేదని అనిపిస్తుంది. హిట్ 3 విషయానికొస్తే.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కంటే వయలెన్స్ ఎక్కువుందనే టాక్ వస్తోంది. నాని కూడా ఈ విషయం ముందే చెప్పాడు. కాబట్టి ఈ తరహా రక్తపాతం సినిమాలు నచ్చేవాళ్లు హిట్ 3కి వెళ్తున్నారు. దీని తర్వాత అంటే త్వరలో 'ద ప్యారడైజ్' సెట్స్ లో నాని అడుగుపెట్టబోతున్నాడు. అనంతరం డైరెక్టర్ సుజీత్ తో ఓ మూవీ చేస్తాడు.



## అల్లు అర్జున్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం బరిలోకి దిగిన ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రం కోసం సన్నద్ధమవుతున్నారు. కోలీవుడ్ సంచలన దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ యొక్క స్క్రిప్ట్ కూడా పూర్తయింది. అంతేకాకుండా, అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ సినిమా కోసం అల్లు అర్జున్‌కు శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. స్టీవెన్స్‌కు టాలీవుడ్‌లో మంచి అనుభవం ఉంది. గతంలో ఆయన ఎన్టీఆర్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో కలిసి విజయవంతమైన చిత్రాలకు పనిచేశారు. టాలీవుడ్ సర్కిల్లో ఆయన అనుభవజ్ఞులైన ఫిట్‌నెస్ నిపుణులు. అయితే తాను అల్లు అర్జున్‌తో పని చేయబోతున్నట్లు స్టీవెన్స్ వెల్లడించాడు. ఈ విషయాన్ని స్వయంగా లాయిడ్ స్టీవెన్స్ ఈరోజు – ద్వారా ధృవీకరించారు. అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఏఏ22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఒక శక్తివంతమైన డాన్ మరియు మాఫియా నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. యువ తమిళ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అల్లు అర్జున్ మరియు అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. లాయిడ్ స్టీవెన్స్ రాకతో అల్లు అర్జున్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారని అభిమానులు ఆశిస్తున్నారు.



## ఓటీటీలో రాబిన్?హుడ్.. ప్రకటనతో క్లారిటీ

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటించిన రాబిన్?హుడ్ మూవీ ఓటీటీలోకి రానుంది. ఈ ఏడాదిలో మార్చి 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి అంచనాలతో థియేటర్స్‌లోకి వచ్చింది. అయితే, మొదటిరోజే మిక్స్ టాక్ రావడంతో అనుకున్నంత కలెక్షన్స్ రాబట్టలేకపోయింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేనీ, రవిశంకర్ ఈ మూవీని నిర్మించారు. ఇందులో నితిన్, శ్రీలీలతో పాటు రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిశోర్, కేతిక శర్మ మెప్పించగా.. ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ క్యామియో రోల్‌తో కనిపించారు. రాబిన్?హుడ్ సినిమా జీ తెలుగు టీవీ ఛానెల్?లో మే 10వ తేదీన సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నట్లు ఒక పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. అయితే, జీ5 అప్‌కమింగ్ సినిమాల విభాగంలో మే 10న ఓటీటీ విడుదల కానుందని ఒక ప్రకటన ఉంది. కొద్దిరోజులుగా జీ నెట్‌వర్క్ ఇలాంటి స్ట్రాటజీనే అమలు చేస్తోంది. కొత్త సినిమాలను టీవీ ప్రీమియర్, ఓటీటీ స్ట్రీమింగ్‌కు ఒకేసారి విడుదల చేస్తుంది. గతంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమా విషయంలో కూడా ఇదే ప్లాన్‌ను జీ తెలుగు అమలు చేసింది. ఇప్పుడు రాబిన్‌హుడ్ చిత్రం విషయంలోనూ దానిని అమలు చేస్తున్నట్లు అర్థం అవుతుంది. మే 10 నుంచి జీ తెలుగు ఓటీటీలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు ఫైనల్ అయింది. సుమారు రూ. 50కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 10 కోట్లు కూడా రాబట్టలేదని టాక్. రామ్ (నితిన్) అనాథ. చిన్నప్పుడు అతన్ని ఓ పెద్దాయన హైదరాబాద్‌లోని ఓ అనాథ ఆశ్రమంలో చేర్పిస్తాడు. అక్కడ తినడానికి తిండిలేక ఇబ్బందిపడుతున్న తోటి పిల్లల కోసం దొంగగా మారతాడు. పెద్దయ్యాక 'రాబిన్‌హుడ్' పేరుతో ధనవంతుల ఇళ్లలో చోరీలు చేస్తుంటాడు. అతన్ని పట్టుకోవడం కోసం రంగంలోకి దిగిన పోలీసు అధికారి విక్టర్(షైన్ చాం టాకో) ఈగోని దెబ్బతీస్తూ ప్రతిసారి దొరికినట్లే దొరికి తప్పించుకుంటాడు. దీంతో విక్టర్ రాబిన్‌ని పట్టుకోవడమే టార్గెట్‌గా పెట్టుకుంటాడు.



## ఎవరినీ బాధపెట్టే ఉద్దేశం తనకు లేదు

### ట్రైబల్ వ్యాఖ్యలపై క్షమాపణలు తెలిపిన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయిన విషయం తెలిసిందే. గత నెల 26న జరిగిన తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ట్రైబల్ అనే పదం వాడడు. అయితే ఈ వ్యాఖ్యలు ఆదివాసులను అవమానించేలా ఉన్నాయని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ ఆరోపించడంతో పాటు హైదరాబాద్ లోని ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గిరిజనులను అవమానించేలా మాట్లాడడం దారుణమని, విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఈ వ్యాఖ్యలను పలు ఆదివాసి సంఘాలు తప్పుబట్టడమే కాకుండా క్షమాపణలు చెప్పాలని కోరాయి. తాజాగా ఈ వివాదంపై విజయ్ దేవరకొండ క్షమాపణలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ తెగల వారిని తాను ఎంతో గౌరవిస్తానని, వారిని దేశంలో అంతర్భాగంగా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎవరినీ బాధపెట్టే లేదా లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని విజయ్ తేల్చి చెప్పారు. అలాగే దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చే సమయంలో, తన సోదరుల వలె భావించే భారతీయులలో ఏ ఒక్క వర్గాన్ని కూడా తాను ఉద్దేశపూర్వకంగా ఎలా వేరు చేస్తానని ఆయన ప్రశ్నించారు.

# ఎరక్కపోయి వచ్చామే...

**హైదరాబాద్ :** గులాబీ గూటినుంచి కాంగ్రెస్ లోకి వలస వచ్చిన 10 మంది పరిస్థితి ఇప్పుడు ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారిందట. వలసొచ్చిన కాంగ్రెస్ పార్టీలో మనస్ఫూర్తిగా ఉండలేకపోతున్నారు. అలాగని తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారన్న చర్చ తెలంగాణ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.మరోవైపు సుప్రీంకోర్టు ఏ క్షణంలో ఎలాంటి తీర్పునిస్తుందో అన్న టెన్షన్ 10 మందిని వెంటాడుతోందట. భవిష్యత్తు బావుంటుందన్న ఆశతో అధికార హస్తం పార్టీలో చేరితే..మొదటికే మోసం వస్తుందా అన్నమానాలు వారిని వెంటాడుతున్నాయట. బీఆర్ఎస్ పార్టీలో కారుగుర్తుపై గెలిచి..ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ ఎమ్మెల్యేలంతా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారట. కాంగ్రెస్ లో చేరిన వెంటనే తాము కూడా అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా ఉంటూ ఇక అన్ని వ్యవహారాలు చక్కబెట్టుకోవచ్చని అంతా భావించారు. కానీ ఇక్కడే వ్యవహారం బెడిసికొట్టింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఆ పది మంది ఎమ్మెల్యేలను అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దగా గుర్తించడంలేదట.ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి,పార్టీలోని ముఖ్య నేతలు, మంత్రులెవరూ తమను పెద్దగా పట్టించుకోవడంలేదని.. పార్టీలోకి వస్తే ఇది చేస్తాం? అది చేస్తామంటూ ఇచ్చిన హామీలపై కనీసం మాటకూడా మాట్లాడడంలేదని 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ, ప్రభుత్వ తీరుపై గుర్రుగా ఉన్నారట. దీంతో తాము పార్టీ మారి తప్పు చేశామా అనే సందిగ్ధంలో పడ్డారట ఆ 10 మంది ఎమ్మెల్యేలు.అయితే కొంత మంది ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి వెళ్తే ఎలా ఉంటుందని ఆలోచన కూడా చేసినట్లు తెలుస్తోంది. గూడెం మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, దానం నాగేందర్ వంటి వలస ఎమ్మెల్యేలు మళ్ళీ బీఆర్ఎస్ లోకి వెళ్లేందుకు ప్రయత్నం కూడా చేశారన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పించినా..ఆ పది మంది ఎమ్మెల్యేలను ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి పార్టీలోకి తీసుకోవద్దని గులాబీ బాస్ కేసీఆర్ స్ట్రాంగ్ నిర్ణయం తీసుకున్నారట.పార్టీలోకి వచ్చేందుకు ట్రై చేసిన ఆ ఎమ్మెల్యేలకు నో ఛాన్స్ అని వారి మొహం మీదే చెప్పేశారట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దీంతో ఏం చేయాలో పాలుపోక..బిక్కమోహంతో కాంగ్రెస్ పార్టీలో కొట్టుమిట్టాడుతున్నారట పార్టీ మారిన ఆ 10 మంది




ఎమ్మెల్యేలు. తమ రాజకీయ భవిష్యత్ ఏంటంటూ దిగాలుగా ఉన్నారని పార్టీవర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ కేటీఆర్, పాడికౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేయడంతో..ఏ క్షణంలో కోర్టు ఎటువంటి తీర్పునిస్తుందో అని తెగ టెన్షన్ పడుతున్నారట వారంతా. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారని స్పీకర్ పై ఇప్పటికే తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు..స్పీకర్ తో పాటు ఆ పదిమంది ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు ఇచ్చి విచారణ కూడా జరిపింది.దీంతో కోర్టు తీర్పుపై ఆ 10మంది ఎమ్మెల్యేల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే తమపై ఖచ్చితంగా వేటు పడడం ఖాయమంటూ కొంతమంది ఎమ్మెల్యేలు అనుమానం వ్యక్తం చేస్తున్నారట. ఒకవైపు కాంగ్రెస్ లో ఉండలేక, మరోవైపు తిరిగి గులాబీ గూటికి వెళ్లలేక ఆ పది మంది ఎమ్మెల్యేలు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది.మొత్తానికి కారుగుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఆ 10 మంది ఎమ్మెల్యేల పరిస్థితి కక్కలేక, మింగలేక అన్నట్లుగా ఉందట. వెళ్లే దారులన్నీ మూసుకుపోవడంతో? ఎలా ముందుకు వెళ్లాలో?ఏం చేయాలో తెలియక తికమక పడుతున్నారట. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతే వీరి పరిస్థితిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటూ తెలంగాణ రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. పార్టీమారిన ఎమ్మెల్యేలపై ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పుతో అనర్హత వేటు పడితే మాత్రం ఉప ఎన్నికలు రావడం ఖాయం.అయితే బై ఎలక్షన్లో గెలిస్తే సరి..ఒకవేళ ఓడిపోతే భవిష్యత్ ఏంటన్న ఆందోళన పార్టీ మారిన ఆ 10 ఎమ్మెల్యేలను వెంటాడుతోందట. ఎందుకంటే సుప్రీం తీర్పు నేపథ్యంలో బై ఎలక్షన్స్ వస్తే?ఆ 10 నియోజకవర్గాల్లో గెలుపు గుర్రాలను దించాలని ఇప్పటికే గులాబీ బాస్ కేసీఆర్ ప్రయత్నాలను మొదలుపెట్టినట్లు టాక్ విన్పిస్తోంది. ఆ దిశగా ఇప్పటికే కాంగ్రెస్ లో అసంతృప్తితో కొట్టుమిట్టలాడుతున్న నేతలకు గాలం వేస్తున్నట్లు సమాచారం. ఐతే ఇవన్నీ లెక్కలు తేలాలంటే సుప్రీంకోర్టు తీర్పునిచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే.

# మాయం కానున్న మూసీ మురుగు

**హైదరాబాద్ :** మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ప్రాజెక్టును చేపట్టింది. రూ. 3,100 కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు నిర్మించనున్నారు. 80 శాతం మురుగు మూసీలోకి చేరుతుండటంతో.. 39 అదనపు ఎస్టీపీలను నిర్మించనున్నారు. నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరం, దక్షిణం వైపు ట్రంక్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు.హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. మూసీ నదికి ఇరువైపులా భారీ మురుగు ట్రంక్ లైన్లను నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రెండు దశల్లో రూ. 3,100 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.త్వరలో జలమండలి ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. మురుగు కలుస్తున్న ప్రాంతాలను గుర్తించి.. లోటుపాట్లను విశ్లేషించిన తర్వాత కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఎంఆర్డీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న మురుగు నీటిలో 80 శాతం మూసీ నదిలోకి చేరుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మధ్యలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న నది పూర్తిగా మురుగుతో నిండిపోయింది.గతంలో జంట జలాశయాల



నుంచి నార్సింగి వరకు కొంతవరకు స్వచ్ఛమైన నీరు కనిపించేది. అయితే.. ఎగువ ప్రాంతాల్లో జనావాసాలు పెరగడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు నదికి ఇరువైపులా 45 కిలోమీటర్ల మేర 2,000 మిమీ నుంచి 2,600 మిమీ డయా పైపులైన్లతో మురుగును మళ్లించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ. 3,100 కోట్ల వ్యయంతో డీపీఆర్ కూడా సిద్ధమైంది. ఆ ప్రణాళికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తోంది.ప్రస్తుతం నగరంలో 52 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఉండగా.. సివరేజీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మరో 39 ఎస్టీపీలు నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్టీపీలను నిర్మించి, ట్రంక్ లైన్లకు అనుసంధానం చేయడం ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సమీకరణపై ఎంఆర్డీసీఎల్ దృష్టి సారించింది. పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నిధుల కోసం దరఖాస్తు చేశారు. త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నీట్ 2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడు

**సిద్దిపేట :** 4వ తేదీన జిల్లాలో నిర్వహించే యూజీ నీట్ 2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఏలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు యూజీ నీట్ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటో, 1 పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ తదితర ఏదేని ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకొని రావాలని అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించరని అన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 883 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను సమకూర్చడం జరిగిందని ఆర్టీసీ బస్సులను కూడా విద్యార్థులను సమయానికి పరీక్ష కేంద్రాలకు చేర్చేలా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష అధికారుల నియామకం, శిక్షణ పూర్తయిందని విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకొని ప్రశాంతంగా పరీక్ష రాయాలని తెలిపారు.



## పిల్లలమర్రికి... అందాల భామలు

**మహబూబ్ నగర్ :** హైదరాబాద్ మే 7 నుండి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. 120 దేశాల నుండి 140 మంది పోటీదారులు హాజరుకానున్నారు. తెలంగాణ సంస్కృతిని చాటేలా పర్యాటక ప్రాంతాల సందర్శన, విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని భావించినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు.హైదరాబాద్ నగరం త్వరలో అంతర్జాతీయ అందాల పోటీలకు వేదిక కానుంది. 72వ మిస్ వరల్డ్ పోటీలు మే 7వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు హైదరాబాద్లో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దాదాపు 120 దేశాల నుండి 140 మందికి పైగా పోటీదారులు.. ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈసారి పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.విదేశీ అతిథులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని భావించినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు.దీంతో సందర్శించే ప్రాంతాల సంఖ్య 22కు చేరుకుంది. అలాగే.. తొలుత హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించాలని అనుకున్నప్పటికీ.. దాని స్థానంలో చారిత్రాత్మక వేయి స్తంభాల గుడిని చేర్చారు. మిగిలిన 20 పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి మార్పులు లేవని అధికారులు స్పష్టం చేశారు. విమానాశ్రయంలో దిగినప్పటి నుండి అతిథులకు తెలంగాణ ఆతిథ్యం.. సంస్కృతిని పరిచయం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో తెలుగు సంప్రదాయానికి అనుగుణంగా బొట్టు పెట్టి,మంగళహార తులతో ఘనంగా స్వాగతం పలకడానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తోంది. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ , పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి స్వయంగా విమానాశ్రయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్ల కోసం శంషాబాద్ పోలీసు అధికారులతో సమావేశమై సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ నెల 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి అధికారులతో సమావేశమై.. అందాల పోటీల వేదికల వద్ద ఏర్పాట్లు.. విదేశీ అతిథుల బస, వసతి సౌకర్యాలు.. భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. ఏర్పాట్లను సమన్వయం చేసుకునేందుకు ప్రభుత్వం త్వరలో ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయనుంది. ఈసారి మిస్ వరల్డ్ పోటీలు కేవలం అందాల ప్రదర్శనకే పరిమితం కాకుండా.. తెలంగాణ గొప్ప సంస్కృతి, కళలు,పర్యాటక రంగాన్ని ప్రపంచానికి చాటి చెప్పే ఒక గొప్ప వేదికగా మారనుంది.

## రాజకీయాల్లో కొత్త గీత

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపాయి. రాబోయే 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసురుతూ, కాంగ్రెస్ దీర్ఘకాల పాలనకు బలమైన సంకేతంగా కనిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఈ ధీమాకు మూలమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను లక్ష్యంగా చేసుకున్నారు. కేసీఆర్ రాజకీయంగా ఒంటరిగా మారి, ఫార్మ్ హౌస్కే పరిమితమవుతారని,ఆయన రాజకీయ ప్రస్థానం ముగిసిపోతుందని ఘాటుగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తిని రేకెత్తించగా, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఇటీవలి ఎన్నికల్లో ఎదురైన ఓటములు, పార్టీలో అంతర్గత సమస్యలు రేవంత్ వ్యాఖ్యలకు బలం చేకూర్చాయని విశ్లేషకులు చెబుతున్నారు.ఉప శీర్షిక 3: తెలంగాణ రాజకీయాల్లో కొత్త గీత రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతున్నాయా? కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తోంది. రైతు రుణమాఫీ, ఉచిత బస్సు పథకం, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యల ద్వారా ప్రతిపక్షాలను రెచ్చగొట్టి, తమ పార్టీ బలాన్ని చాటాలని చూస్తున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణలో 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి, దశాబ్దాల తర్వాత అధికారంలోకి వచ్చింది.

**ఈ విజయం రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఊపిరిపోసింది**

**ప్రతిపక్షాల స్పందన**

బీఆర్ఎస్, బీజేపీ నేతలు రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ ఇంకా రాజకీయంగా బలంగా ఉన్నారని, రేవంత్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత దాడిగా ఉన్నాయని విమర్శించారు. సామాన్య ప్రజలు ఈ వ్యాఖ్యలను రాజకీయ డ్రామాగా భావిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ పాలనపై సానుకూల దృక్పథం ఉన్న వారు రేవంత్ ధీమాను సమర్థిస్తున్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం రాజకీయ ఆరోపణలుగానే కాక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దీర్ఘకాల లక్ష్యాలను సూచిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతాయా లేక రాజకీయ శత్రుత్వాన్ని మరింత పెంచుతాయా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## బీఆర్ఎస్లో చేరికలు

**జహీరాబాద్ :** జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 50 మంది బీజేపీ నేతలు, కార్యకర్తలు మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్లో చేరారు. న్యాలకల్ మండల్ రత్నపూర్ గ్రామం నుండి 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్లో ఎమ్మెల్యే మాణిక్ రావు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. బీజేపీ నేతలు మాజీ ఎంపీటీసీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు తుకారాం, భాస్వరం, సంగశేటి, సంజీవ్, అమృత్ తదితరులకు హరీష్ రావు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ తెలంగాణను బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. తెలంగాణకు అన్యాయం తప్ప ఏం చేయలేదు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రారంభించిన బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టు ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది. జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోంది. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుంది. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయింది. మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట పోరండ్ల గ్రామస్థుల ఆందోళన

**జగిత్యాల :** తన భూమి అక్రమించారని పోరండ్ల రైతు మల్లారెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎకరంన్నర వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. రైతు ఆత్మహత్యకు గ్రామంలోని ముగ్గురితో పాటు పోలీసులే కారణమని స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసారు. న్యాయం జరిగే వరకు కదలని రైతు కుటుంబసభ్యులు అంటున్నారు..

## నీళ్లు లేక ఎడారిగా మారిన దేవాదుల,సమ్మక్క సాగర్ ప్రాజెక్టులు

**ములుగు :** ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం లోని గుట్టల గంగారం వద్ద ఉన్న జే చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్,తుపాకుల గూడెం వద్ద ఉన్న సమ్మక్క సాగర్ బ్యారేజి లో నీళ్ళు లేక ఎడారిని తలపిస్తున్నాయి.ఎగువ ఇన్ఫ్లో తగ్గడంతో ప్రాజెక్టుల వద్ద ఇసుక మేటలు దర్శనమిస్తున్నాయి.ఎగువ నుంచి ఇన్ఫ్లో తగ్గడంతో పాటు బ్యారేజి లో నీరు ఎక్కువగా లేకపోవడంతో దేవాదుల ఇంటెక్ వేల్ వద్ద కొన్ని మోటార్లను నిలిపివేశారు. సమ్మక్క సాగర్ బ్యారేజి జలాశయంలో నీటి నిల్వలు పూర్తిగా తగ్గి పోయాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.